సాక్షి 24|7

అనంతపురం

సోమవారం 1-1-2018







నయాజోష్



ఉరిమే ఉత్సాహం...ఉరకలెత్తే ఆనందం... నూతన సంవత్సర ఆగమనం సందర్భంగా... జిల్లా వ్యాప్తంగా పండుగ వాతావరణం నెలకొంది. బాణసంచా వెలుగు జిలుగులు అంబరాన్నంటాయి. కోటి ఆశలతో నవ వసంతానికి 'అనంత' ఘన స్వాగతం పలికింది. ఇక యువతరం న్యూఇయర్ కేక్‌లు, కాక్‌టైల్ డిన్నర్‌లు, డప్పుల హోరుతో కొత్త సంవత్సరానికి 'గ్రాండ్ వెల్‌కం' చెప్పారు. వాట్సాప్, ఫేస్‌బుక్, ట్విట్టర్ లాంటి సోషల్ మీడియాల్లో 'న్యూఇయర్ విషెస్'ను షేర్ చేశారు. రాత్రి 11 గంటల నుంచే ఎప్పుడు 12 గంటలవుతుందా... అని సెల్‌ఫోన్‌లు చూస్తూ గడిపారు. 30 సెకండ్ల ముందు నుంచి కౌంట్‌డౌన్ మొదలెట్టి 2018కి గ్రాండ్ వెల్‌కం చెప్పారు. తెలిసిన వారు, తెలియని వారు అని తేడా లేకుండా కనిపించిన వారందరికీ విషెస్ చెబుతూ సందడి చేశారు.

- సాక్షిప్రతినిధి, అనంతపురం

అండర్–13 విజేత అనంత 16లో







(Dwaraka) https://t.me/telugudailynews

(Dwaraka) https://t.me/telugudailynews



జిల్లా ప్రజలకు కలెక్టర్ శుభాకాంక్షలు



అనంతపురం అర్బన్: జిల్లా ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులకు కలెక్టర్ జి.వీరపాండియన్ ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలిపారు. ఏడాది పొడవునా ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, అన్ని కుటుంబాల్లో ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. అన్ని రంగాల్లోనూ జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించడమే లక్ష్యంగా ముందుకు వెళతామన్నారు. ప్రధానంగా వ్యవసాయ, పారిశ్రామికంగా జిల్లాను అగ్రస్థానంలో నిలిపే దిశగా చర్యలు తీసుకుంటామన్నారు.

అయ్యప్ప అంబుళం పూజ

అనంతపురం కల్చరల్: స్థానిక పాతూరు అమ్మవారి శాలలో ఆదివారం అయ్యప్ప మాలధారులు అంబుళం పూజ నిర్వహించారు. వాసవీ దీక్షా కమిటీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అయ్యప్ప విగ్రహాలను సుందరంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భజనలతో హరిహర సుతుని నామస్మరణ మార్మోగింది. ఆలయ కమిటీ నిర్వాహకులు, వాసవీ మండలి సభ్యులు పాల్గొన్నారు.



అంబుళం పూజ నిర్వహిస్తున్న దృశ్యం





అనంతపురంలోని ద్వారకా విలాస్‌లో జరిగిన నూతన సంవత్సర వేడుకల్లో నృత్యం చేస్తున్న చిన్నారులు, స్టెప్పులేస్తున్న డీఎస్పీ శ్రీనివాసులు తదితరులు



ప్రముఖుల న్యూఇయర్ విషెస్


అనంతపురం: నూతన సంవత్సరం సందర్భంగా జిల్లా ప్రజలకు మాజీ ఎంపీ, వైఎస్సార్ సీపీ అనంతపురం పార్లమెంట్ అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి, ఉరవకొండ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి, హిందూపురం పార్లమెంట్ అధ్యక్షుడు శంకరనారాయణ శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరంలో అందరికీ శుభం జరగాలని, ప్రతి కుటుంబం సుఖశాంతులతో గడపాలని ఆకాంక్షించారు.

శుభాకాంక్షలు తెలిపిన మంత్రులు

జిల్లా మంత్రులు కాలవ శ్రీనివాసులు, పరిటాల సునీత జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలిపారు. వీరితో పాటు చీఫ్ విప్‌లు పల్లెరఘునాథ్ రెడ్డి, పయ్యావుల కేశవ్, విప్ యామినిబాల, ఇతర ప్రజాప్రతినిధులు, జాయింట్ కలెక్టర్ టి.కె.రమామణి, జేసీ–2 సయ్యద్ ఖాజా మొహిద్దీన్ శుభాకాంక్షలు తెలిపారు.









నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు
గత 11 సంవత్సరాలుగా మమ్ములను ఆదరిస్తున్న తల్లి దండ్రులకు, విద్యార్థిని, విద్యార్థులకు నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు. భవిష్యత్తులో కూడా మా విద్యా సంస్థలపై ఇదే ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని ఆశిస్తున్నాము.
Groups: MPC, Bi.P.C, CEC, MEC TM/EM
విజ్ఞాన్ జూనియర్ కళాశాలలు
A Temple of Knowledge
KTR ఫంక్షన్ హాల్ తరువాత, గుత్తి రోడ్డు, అనంతపురము.
ఉమాగోడౌన్ ఎదురుగా, గుత్తిరోడ్డు, అనంతపురము.
Cell : 9966025861, 62, 63, 65

రోడ్డు ప్రమాదంలో కానిస్టేబుల్ మృతి



దినేష్ (ఫైల్)

బుక్కరాయసముద్రం: రోడ్డు ప్రమాదంలో ఏఆర్ కానిస్టేబల్ దుర్మరణం చెందాడు. నూతన సంవత్సరం వేడుకలు జరుపుకోవాల్సిన ఇంట విషాదఛాయలు అలుముకున్నాయి. బుక్కరాయసముద్రం మండల కేంద్రానికి చెందిన కొండమీద రాయుని కుమారుడు దినేష్ (25) తెలంగాణ రాష్ట్రం సిరిసిల్ల జిల్లాలోని బెటాలియన్‌లో ఏఆర్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నాడు. ఇటీవల స్వగ్రామానికి వచ్చాడు. శనివారం రాత్రి తండ్రిని తోట వద్ద దింపి.. దినేష్ ద్విచక్ర వాహనంలో ఇంటికి వస్తుండగా బుక్కరాయసముద్రంలోని తాడిపత్రి రోడ్డులో గుర్తు తెలియని వాహనం ఢీకొంది. తీవ్రంగా గాయపడిన అతడిని స్థానికులు 108 వాహనంలో అనంతపురం సర్వజనాస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ దినేష్ ఆదివారం మృతి చెందాడు. ఎస్ఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పోలీసు లాంఛనాలతో స్వగ్రామంలో ఏఆర్ కానిస్టేబుల్ అంత్యక్రియలు నిర్వహించారు.

2018 Happy New Year!
అనంతపురం జిల్లా ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, విద్యార్థి, విద్యార్థునులకు వారి తల్లిదండ్రులకు ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు
SRI VIJAYANAGAR COLLEGE OF LAW & P.G. STUDIES
(Affiliated to S.K. University)
Housing Board Colony, Anantapuramu - 515 001, Ph : 08554-240024

నూతన సంవత్సర శుభాకాంక్షలు
తవిశల నాగభూషణ రెడ్డి Cell : 9440044907 08559-224907
తవిశల సిల్క్ శారీస్
Mfrs of : Hand - Loom Pure Silk Sarees
పెళ్ళిపట్టు చీరల ప్రత్యేక షోరూం
డి.నెం. 11-158, అంజుమన్ సర్కిల్, ఎంట్రెన్స్ తొగట వీధి, ధర్మవరం - 515 671. అనంతపురము జిల్లా. ఏ.పి.

DISTANCE EDUCATION
ACHARYA NAGARJUNA UNIVERSITY - GUNTUR.
(UGC-DEB Approved and NAAC-'A' Grade University)
(Authorised Study Centre : SKSL DC BTP, Code : 322
జిల్లాలో ఆచార్యనాగార్జున యూనివర్శిటీ ఏకైక డిస్టెన్స్ ఎడ్యుకేషన్ స్టడీ సెంటర్
కోర్సులు : BA, B.Com., B.Sc. (All Groups), BBA... (3 Years), MA, M.Com., M.Sc. (All Groups), MSW, MBA, MCA... (2 Years), BLISc., MLISc., PG డిప్లొమా - మేనేజ్‌మెంట్ డిప్లొమా (All Groups)... (1 Year) పై తెల్పిన అన్ని కోర్సులకు అడ్మిషన్లు జరుగుచున్నవి.
Direct Admissions Last Date : 31-01-2018: UG / PG I Year Exam Date : May 2018
సూచన : 10వ తరగతి పాస్ లేక ఫెయిల్, Inter ఫెయిల్ (18 సం॥ నిండిన) వారికి Entrance ద్వారా డిగ్రీ చేయుటకు ఆఖరు తేది : 18-01-2018
Entrance Test : Last Sunday January 2018
For Admissions Head Office
RM DEGREE COLLEGE
Raghuveera Towers, 4th Floor, ANANTHAPURAMU.
Cell : 8333085320, 8500035856, 9949421787
Office Timings : MON-SAT : 9-00 AM - 7-00 PM, SUN : 10-00 AM - 2-00 PM
B.Siva Sankar M.A. Litt, M.Phil. Co-ordinator

అనంతపురం జిల్లా ప్రజలకు శుభవార్త నూతన సంవత్సర శుభాకాంక్షలు-2018
డా॥ అక్బర్ సూపర్ స్పెషాలిటి కంటి ఆసుపత్రి
సాయినగర్, 6వ క్రాస్, అనంతపురం. ఫోన్: 08554-235009
గత 2 దశాబ్దాలుగా అనంతపురం జిల్లా ప్రజలకు కంటి వైద్యములో విశిష్టసేవలు అందించిన డా॥ అక్బర్ కంటి ఆసుపత్రిలో జిల్లాలోని మొట్టమొదటి సారిగా మరిన్ని సేవలు మీ ముందుకు...
+ Dr. NTR వైద్యసేవా పథకం EHS (ఎంప్లాయి హెల్త్ స్కీమ్) ప్రభుత్వ ఉద్యోగస్తులకు పెన్షనర్లకు వారి వారి కుటుంబ సభ్యులకు హెల్త్ కార్డులగల ఉద్యోగస్తులకు ఉచితంగా మెడిసిన్ సౌకర్యం
+ పోలీస్ వారికి ఆరోగ్య భద్రత, JNTU, APCPDCL వారికి, మేజర్ ఇన్సూరెన్స్ కంపెనీస్
లాసిక్ లేజర్ ట్రీట్మెంట్ : 18 సం॥ నుండి 40 సంవత్సరముల వారికి కళ్ళజోడు లేకుండా చేయు లేజర్ ట్రీట్మెంట్.
కంటి రెటీనా ఆపరేషన్లు :
డయాబెటిక్ రెటినోపతి లేజర్ ట్రీట్మెంట్ మరియు హైపర్‌టెన్షన్ రెటినోపతి (బి.పి)కి లేజర్ ట్రీట్మెంట్ కలదు.
ఫ్యాకోలేజర్ సర్జరీ: అత్యాధునిక ఫ్యాకోలేజర్ ట్రీట్మెంట్ సర్జరీ, శుక్లము ఆపరేషన్ (క్యాటరాక్ట్) కలదు.
Dr. B. AKBAR SAHEB MBBS, MS (Opthmal), D.O. (OSM), FAPS Civil Surgeon & Superintendent (Retd.)
Dr. B. AFTAB MBBS, CAS
Dr. B. ALTAF AKBAR MBBS, DO, FRCS, (UK Glasgow) FICO, ఫ్యాకోలేజర్ & లాసిక్ సర్జన్
డా॥ స్మిత P. దేవగిరికర్, MBBS, DO, DNB కన్సల్టెంట్, (డా॥ అక్బర్ కంటి ఆసుపత్రి)
డా॥ మురళీమోహన్, MS, DNB FRCS, (UK) FRVS, FICO, విట్రో రెటినల్ సర్జన్
డా॥ ఏక్తా అగర్వాల్, Oculo Plasty Surgeon

ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్
(భారత ప్రభుత్వ షెడ్యూల్డ్ బ్యాంక్)
ప్రధాన కార్యాలయం : కడప
మా ఖాతాదారులకు, మరియు శ్రేయోభిలాషులకు నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు
మీ సొంతింటి కలను సాకారము చేసుకొనుటకు సులువైన మార్గం
HOME LOAN CAMPAIGN
గృహ ఋణమేళా
(01-01-2018 నుండి 28-02-2018)
• గృహ కొనుగోలుకు, కట్టుకొనుటకు మరియు మరమ్మత్తులకు • అన్ని ఛార్జీలు మినహాయింపు
• గృహ ఋణాలపై అతి తక్కువ వడ్డీ
• 50 లక్షలు మరియు ఆపైన 8.45% వడ్డీ మాత్రమే
• వడ్డీరాయితీతో గృహఋణం ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం (PMAY) ద్వారా రూ.2.67 లక్షల వరకు వడ్డీ రాయితీ (పథకం యొక్క అర్హత ప్రకారం)
గమనిక : బ్యాంకు షరతులు వర్తించును
వివరములకు సమీపంలో వున్న మా శాఖను సంప్రదించండి.

2018 నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు
MASSEY FERGUSON
మాసీ పవర్ పొంచ్ వాగ్దానం, సంవత్సరం అంతా ఎక్కువ పనిచేస్తూనే ఉంటుంది.
50 HP మాసీ 7250
శ్రీలక్ష్మి ట్రాక్టర్స్
గుత్తి రోడ్డు, Opp. K.T.R. ఫంక్షన్ హాల్ అనంతపురము.
08554-222884, 7036666780

Happy New Year 2018
మా అమూల్యమైన కస్టమర్లకు మిత్రులకు, శ్రేయోభిలాషులకు, జిల్లా ప్రజలకు నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు
కేవలం రూ॥ 63,999/-
డబుల్ కాట్ + సెంచురి బెడ్ 5" + సోఫాసెట్ + 4 చేర్స్ డైనింగ్ టేబుల్ + టీపాయ్
మా వద్ద ఫర్నీచర్ కొనండి
BAJAJ FINSERV 0% Interest 0 ప్రాసెసింగ్ ఫీ
అనంతపూర్ ఫర్నీచర్
అధీకృత డీలర్ : గోద్రెజ్ ఇంటీరియో, సెంచురి, రిలాక్స్‌వెల్, కర్లాన్
రాజు రోడ్డు, Opp. మహావీర్ ఎలక్ట్రానిక్స్, అనంతపురము.
సెల్ : 9440287414, 9494317536

Mahindra
Happy New Year-2018 M.G.B. MOBILES
మా విలువైన కస్టమర్లకు, ఫైనాన్షియర్లకు, బ్యాంకర్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు యం.జి.బి. మొబైల్స్ వారి నూతన సంవత్సర శుభాకాంక్షలు
Upto Benefit of Rs. 50,000/- limited stock only Hurry up...
★ Starting Price Rs. 4.42 Lakhs
★ 6 Seating Capacity
★ ABS with Air Bags
★ Warranty 2 years unlimited KMs
★ Under Floor Storage Space
★ Joystick Gear Lever
PRESENTING THE ALL-NEW KUV100 NXT
* Conditions Apply
Highest Mileage 22.03 kmpl
M.G.B. MOBILES
Sy. No. 241/2C, 242 & 243, N.H.-44, Bangalore Road, Kakkalapalli (V), Ananthapuramu.
Cell : 8500162427, 7382963790

(Dwaraka) https://t.me/telugudailynews

(Dwaraka) https://t.me/telugudailynews

భవిష్యం

మేషం: ఉత్సాహం, పట్టుదలతో ముందుకు సాగుతారు. ఆర్థిక విషయాలు సంతృప్తినిస్తాయి. పనులు విజయవంతంగా పూర్తి. వ్యాపారవృద్ధి. ఉద్యోగులకు అనుకూలం.

వృషభం: సన్నిహితులతో ముఖ్య విషయాలు చర్చిస్తారు. ఆలయాలు సందర్శిస్తారు. పనుల్లో స్వల్ప ఆటంకాలు. వ్యాపారాలు కొద్దిపాటి లాభాలు. ఉద్యోగులకు మార్పులు ఉండవచ్చు.

మిథునం: బంధువుల కలయిక.



విందువినోదాలు. పనుల్లో పురోగతి. ఆధ్యాత్మిక చింతన. వాహనయోగం. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి. ఉద్యోగులకు ప్రోత్సాహం.

కర్కాటకం: శ్రమకు ఫలితం కాస్త కనిపిస్తుంది. పనుల్లో జాప్యం. ఆర్థిక పరిస్థితి మందగిస్తుంది. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలు నత్తనడకన సాగుతాయి.

సింహం: దూరపు బంధువుల కలయిక. విందు వినోదాలు. యత్నకార్యసిద్ధి. మీ అంచనాలు నిజమవుతాయి. వ్యవహారాలలో విజయం. వ్యాపార, ఉద్యోగాలలో ముందడుగు వేస్తారు.

కన్య: అనుకున్న పనుల్లో విజయం. ఆప్తుల నుంచి ఆహ్వానాలు అందుతాయి. ఒక సమాచారం ఊరటనిస్తుంది. ఆలయ దర్శనాలు. వృత్తి, వ్యాపారాలు ఉత్సాహవంతంగా ఉంటుంది.

తుల: రుణాలు చేస్తారు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. బంధువులతో తగాదాలు. పనులు నెమ్మదిగా సాగుతాయి. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒత్తిడులు.

వృశ్చికం: కుటుంబసమస్యలు. ఆర్థిక ఇబ్బందులు. పనులు నిదానంగా సాగుతాయి. ఆలయాలు సందర్శిస్తారు. వ్యాపారాలు స్వల్పంగా లాభిస్తాయి. ఉద్యోగులకు బాధ్యతలు పెరుగుతాయి.

ధనుస్సు: కొత్త కార్యక్రమాలు చేపడతారు. ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. పలుకుబడి పెరుగుతుంది. బంధువులతో సఖ్యత. వృత్తి, వ్యాపారాలు ఉత్సాహవంతంగా ఉంటాయి.

మకరం: శుభకార్యాలకు హాజరవుతారు. ఆర్థికాభివృద్ధి. కీలక నిర్ణయాలు. వ్యవహారాలలో విజయం. ఆప్తుల నుంచి ఆహ్వానాలు. వృత్తి, వ్యాపారాలు అనుకూలిస్తాయి.

కుంభం: రాబడి కన్నా ఖర్చులు అధికం. పనులు నిదానంగా సాగుతాయి. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. బంధువులతో వివాదాలు. వృత్తి, వ్యాపారాలు సాదాసీదాగా ఉంటాయి.

మీనం: మిత్రులతో మాటపట్టింపులు. ధనవ్యయం. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. చేపట్టిన పనులు నిదానంగా సాగుతాయి. వృత్తి, వ్యాపారాలలో స్వల్ప మార్పులు.

– సింహంభట్ల సుబ్బారావు

రుణమాఫీ మాయలో రైతులు విలవిల

- అర్జీలిచ్చేందుకు మూడో రోజూ పోటెత్తిన రైతులు
- నేడు కదిరి డివిజన్ మండలాల రైతులకు అవకాశం



అర్జీలు ఇచ్చేందుకు పెద్ద ఎత్తున తరలివచ్చిన రైతులు

అనంతపురం అగ్రికల్చర్: రుణమాఫీ పేరెత్తగానే రైతులు తారెత్తిపోతున్నారు. మూడున్నరేళ్లుగా మాఫీ కష్టాలు రైతులను వెంటాడుతున్నాయి. శుక్రవారం రాప్తాడులో నిర్వహించిన కార్యక్రమంలో ఆరు మండలాల నుంచి 2 వేలకు పైగా అర్జీలు అందగా.. శనివారం అనంతపురం, కళ్యాణదుర్గం రెవెన్యూ డివిజన్లకు మార్కెట్‌యార్డులో నిర్వహించిన కార్యక్రమంలో ఏకంగా 6 వేలకు పైగా అర్జీలు వచ్చాయి. ఆదివారం ధర్మవరం, పెనుకొండ రెవెన్యూ డివిజన్ల పరిధి రైతులకు నిర్వహించిన పరిష్కార వేదికకు 4 వేల వరకు రుణమాఫీ ఫిర్యాదులు వచ్చాయి. ఇక జనవరి ఒకటో తేదీ కదిరి డివిజన్ పరిధిలో రైతులకు నిర్వహించనున్నారు. ఇందులో కూడా ఎంతలేదన్నా 3 వేలకు పైచిలుకు అర్జీలు రావచ్చని చెబుతున్నారు.

మంత్రి సునీత తీరుపై విమర్శలు

ప్రధానంగా రాష్ట్ర మంత్రిగా ఉన్న పరిటాల సునీత కేవలం రాప్తాడు నియోజక వర్గానికి మంత్రి అన్నట్లుగా ఆరు మండలాలకు ఈనెల 29న రాప్తాడులో పరిష్కార వేదిక నిర్వహించడంపై అధికార పార్టీకి చెందిన మంత్రులు, విప్‌లు, ఎమ్మెల్యేలు వ్యవసాయశాఖ అధికారులపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడుతూనే సీఎం చంద్రబాబు, ఇతర ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినట్లు చెబుతున్నారు. దీంతో ఆగమేఘాల మీద అనంతపురం మార్కెట్‌యార్డులో పరిష్కార వేదిక ఏర్పాటు చేసినట్లు ఆ శాఖ వర్గాలు తెలిపాయి. అయితే కొందరు ఎమ్మెల్యేలు తమ నియోజక వర్గ పరిధిలో ప్రత్యేకంగా ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమం పెట్టాలని పట్టుపట్టడంతో సంక్రాంతి తర్వాత చర్యలు తీసుకునే అవకాశాలు ఉన్నట్లు చెబుతున్నారు. జనవరి 2 నుంచి జరగనున్న జన్మభూమిలో రుణమాఫీ, ఇన్‌పుట్‌సబ్సిడీ లాంటివి రచ్చచేయకుండా రైతులను ఊరడించడానికి ఫిర్యాదుల స్వీకరణ పూర్తి చేయాలని సీఎం పేషీ నుంచి ఆదేశాలు రావడంతో ఈ కార్యక్రమం కొనసాగించినట్లు వ్యవసాయశాఖ వర్గాలు తెలిపాయి.

అర్జీలు ఇస్తూనే ఉన్నా



రూ.50 వేల లోపు రుణాలు ఒకేసారి మాఫీ అయితాయని ఎంతో ఆనందపడ్డా. మూడేళ్ల నుంచి అర్జీలు ఇస్తూనే ఉన్నా. నాకున్న రూ.37 వేల బ్యాంకు రుణం మాఫీ కాలేదు. అప్పు చేసి వడ్డీతో చెల్లించా.

– లక్ష్మానాయక్, పీకేపీ తండా, నల్లమాడ మండలం

ఏదీ అర్థం కావడం లేదు



రుణమాఫీ గురించి ఇప్పటికీ అంతుచిక్కడం లేదు. అర్జీ ఇచ్చినపుడల్లా అయిపోతుందిపో అంటున్నారు. ఇప్పటి వరకు ఆరుసార్లు అర్జీలిచ్చినా మాఫీ కావడంలేదు. తొమ్మిది ఎకరాలపై తీసుకున్న రూ.1.30 లక్షల రుణం మాఫీ అవుతుందనుకుంటే నయాపైసా మాఫీ కాలేదు.

– ఎస్.తిప్పేస్వామి, పాపంపల్లి, కళ్యాణదుర్గం మండలం

జిల్లా జూనియర్, సబ్ జూనియర్ రెజ్లింగ్ జట్ల ఎంపిక



ఎంపికైన జూనియర్, సబ్-జూనియర్ రెజ్లింగ్ జట్లు

అనంతపురం సప్తగిరి సర్కిల్: జిల్లా జూనియర్, సబ్-జూనియర్ రెజ్లింగ్ జట్ల ఎంపిక స్థానిక అనంత క్రీడా మైదానంలో ఆదివారం నిర్వహించారు. ప్రతిభ కనబరచిన క్రీడాకారులను జిల్లా జట్టుకు ఎంపిక చేసినట్లు రెజ్లింగ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శ్రీవాస్‌రెడ్డి, శ్రీనివాసులు తెలిపారు. ఎంపికైన జూనియర్ జిల్లా జట్టు జనవరి 10 నుంచి 12 వరకు ప్రకాశం జిల్లాలో జరిగే అంతర్ జిల్లాల క్రీడా పోటీల్లోను, సబ్-జూనియర్ జట్టు జనవరి 20 నుంచి 22 వరకు వైఎస్సార్ కడప జిల్లాలో జరిగే 4వ రాష్ట్రస్థాయి బాల, బాలికల రెజ్లింగ్ పోటీల్లో హాజరవుతారన్నారు. కార్యక్రమానికి ఆర్డీటీ క్రీడా మైదానం మేనేజర్ సురేంద్ర, కోచ్ రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ బాలుర జట్టు :
ఫ్రీ స్టైల్ : పవన్‌కళ్యాణ్, ఆనంద్, వంశీకృష్ణ, సుధాకర్, గణేష్
గ్రీకో రోమన్ : జాఫర్‌అలి, వినోద్ కుమార్, అల్లీష్, మోహన్‌కృష్ణ, మారుతీ, రవీంద్రారెడ్డి.
సబ్-జూనియర్ బాలుర జట్టు :
ఫ్రీ స్టైల్ : అనిల్‌కుమార్, లోహిత్ కుమార్, జానకిరాముడు, అనిల్ కుమార్, షాషావలి, శ్రీహర్ష, వంశీకృష్ణ, సుబహాని
గ్రీకో రోమన్: నరసింహ, నారాయణస్వామి, సురేంద్ర, ప్రసాద్, తరుణ్‌కుమార్, సునీల్, అరవింద్
సబ్-జూనియర్ బాలికల జట్టు : కావ్యశ్రీ, స్వర్ణిత, శ్రావణిబాయి, అపర్ణ, నస్రీన్‌బాను, విజయలక్ష్మి, మసూద, నందిని, శాంతి

తిరుమల సమాచారం



తిరుమలలో ఆదివారం భక్తుల రద్దీ చాలా తగ్గింది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 6 కంపార్ట్‌మెంట్లు మాత్రమే నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు	–ఖాళీ లేవు
రూ.50 గదులు	–ఖాళీ లేవు
రూ.100 గదులు	–ఖాళీ లేవు
రూ.500 గదులు	–ఖాళీ లేవు

రద్దీ కారణంగా జనవరి రెండో తేదీ వరకు ప్రత్యేక సేవలు రద్దు చేశారు.

కసాపురం ఆలయ సమాచారం



గుంతకల్లు రూరల్: కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామివారికి సోమవారం నిర్వహించే పూజల వివరాలు

- వేకువజామున 4.15 గంటలకు స్వామివారి మూలవిరాట్‌కు పంచామృతాభిషేకం.
- 5.30 గంటలకు అలంకరణ నిజరూప దర్శనం.
- ఉదయం 6.30 గంటలకుప్రత్యేక పుష్పాలంకరణ, నిత్య పూజలతో భక్తులకు దర్శనం.
- ఉదయం 11.30 గంటలకు మహా నివేదన.
- మధ్యాహ్నం 12.30 గంటలకు మహామంగళహారతి. అనంతరం ఆలయం మూసివేత.
- మధ్యాహ్నం 2 గంటల నుంచి పూజలు
- రాత్రి 8.30 గంటలకు మహామంగళ హారతితో ఆలయం మూసివేత.

వాతావరణం

రానున్న 24 గంటల్లో ఢిల్లీ, వాయవ్య భారతదేశం, ఉత్తరప్రదేశ్, బిహార్, ఉత్తర మధ్యప్రదేశ్, ఉత్తర జార్ఖండ్, అస్సాంలలో దట్టమైన పొగమంచు ఆవరించి ఉంటుంది. అండమాన్, నికోబార్ దీవుల్లో మోస్తరు వర్షాలు, ఆంధ్రప్రదేశ్, ఒడిశా తీరప్రాంతాల్లో తేలికపాటి వర్షం కురిసే అవకాశం ఉంది. పశ్చిమ హరియాణా, ఉత్తర రాజస్తాన్‌లో చలిగాలులు వీచే అవకాశం ఉంది.

అనంతపురం వాతావరణం

గరిష్టం కనిష్టం
31.1°/16.2°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	23.9	06.4
కోల్‌కతా	27.2	15.3
బెంగళూరు	26.8	16.1
ముంబై	31.7	16.3
చెన్నై	30.5	22.4

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
ఒంగోలు	33.7/20.9	తాడేపల్లిగూడెం	30.8/19.7
గుంటూరు	32.2/14.2	కర్నూలు	30.8/16.8
ఖమ్మం	31.8/11.0	హైదరాబాద్	30.8/12.0
చిత్తూరు	31.5/18.5	రంగారెడ్డి	30.8/12.0
తిరుపతి	31.5/18.5	కడప	30.7/17.5
విజయవాడ	31.5/18.5	విశాఖపట్నం	30.6/21.8
నెల్లూరు	31.4/22.0	నిజామాబాద్	30.5/13.9
మెదక్	31.2/09.7	ఆదిలాబాద్	30.4/05.7
అనంతపురం	31.1/16.2	కాకినాడ	30.0/19.4
మహబూబ్‌నగర్	31.1/15.0	వరంగల్	29.7/13.5
కరీంనగర్	31.0/12.0	నల్లగొండ	29.1/13.6
ఏలూరు	30.8/19.7	శ్రీకాకుళం	27.9/15.5
రాజమండ్రి	30.8/19.7	విజయనగరం	27.9/15.5

బుల్లితెర


www.sakshi.com

సాక్షి SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 గుడ్ మార్నింగ్
ఉ.07.30 కేఎస్‌ఆర్ లైవ్ షో
ఉ.08.30 న్యూస్ ఫీచర్
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 బతుకు చిత్రం
ఉ.10.30 జనపథం
ఉ.11.30 న్యూస్ ఫీచర్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
సా.06.00 రీజనల్ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజైన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే

టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 అమ్మోరు తల్లి
ఉ.09.30 ఉలవచారు బిర్యాని
మ.12.00 గ్యాంగ్ లీడర్
మ.03.00 చెప్పవే చిరుగాలి
రా.09.00 తుఫాన్



హెచ్‌బీవో
ఉ.06.00 ట్రెసర్స్
ఉ.07.27 స్టోర్క్స్
ఉ.10.53 సూసైడ్ స్క్వాడ్
సా.06.59 మీట్ ద ఫాకర్స్
రా.09.00 మ్యాన్ ఆఫ్ స్టీల్




మా మూవీస్
ఉ.07.00 ఆనంద్
ఉ.09.00 డాన్
మ.12.00 ఖుషి
సా.06.00 భలే భలే మగాడివోయ్
రా.09.00 మాస్



మూవీస్ నౌ
ఉ.09.45 మినియన్స్
ఉ.11.30 జురాసిక్ పార్క్
మ.01.30 ద జంగిల్ బుక్
మ.03.20 స్పెక్టర్
రా.09.00 ద రివెనెంట్



స్టార్ మూవీస్
ఉ.06.32 జూమ్
ఉ.08.13 ద క్రూడ్స్
ఉ.11.36 డాక్టర్ స్ట్రేంజ్
మ.01.46 ఫైండింగ్ డోరీ
రా.09.00 ఫ్రోజెన్



జీ సినిమా
ఉ.07.30 కొరియర్ బాయ్ కళ్యాణ్
మ.12.02 ఫిర్ హెరా ఫేరీ
మ.03.20 వివాహ్
రా.09.00 బాఘీ
రా.11.49 ఆర్య: ఏక్ దీవానా


























(Dwaraka) https://t.me/telugudailynews

(Dwaraka) https://t.me/telugudailynews





మీ పనితీరు సరిగాలేదు



మాట్లాడుతున్న కలెక్టర్ జి.వీరపాండియన్

మరుగుదొడ్ల నిర్మాణంలో నిర్లక్ష్యాన్ని సహించను

కలెక్టర్ వీరపాండియన్

అనంతపురం అర్బన్: 'వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంలో ప్రభుత్వం ఎంత పట్టుదలతో ఉందే పలుమార్లు చెప్పాను... అయినా మీ పనితీరులో మార్పులేదు... మరుగుదొడ్ల నిర్మాణంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు' అని ఉరవకొండ నియోజకర్గ మండల స్థాయి అధికారులపై కలెక్టర్ జి.వీరపాండియన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధ్యతారాహిత్యాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించనని, తీరు మారకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆదివారం ఉరవకొండ నియోజకవర్గం పరిధిలోని మండల స్థాయి అధికారులతో మరుగుదొడ్ల నిర్మాణం అంశంపై ప్రత్యేకంగా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని నియోజకవర్గాలతో పోలిస్తే మరుగుదొడ్ల నిర్మాణంలో ఉరవకొండ నియోజకవర్గం చాలా వెనుబడి ఉందంటూ అసంతృప్తి వ్యక్తం చేశారు. అధికారులు, సిబ్బంది మధ్య సమన్వయలోపం స్పష్టంగా కనిపిస్తోందని అసహనం వ్యక్తం చేశారు. ఏ శాఖ అయినా చెప్పిన పనిని సకాలంలో చేయకపోతే తీవ్రంగా పరిగణిస్తామని హెచ్చరించారు. ఉరవకొండ నియోజకవర్గానికి ప్రత్యేక అధికారిగా ఆర్‌డీఓ మలోలని నియమించామన్నారు. తీరు మార్చుకుని సమన్వయంతో పనిచేసి మరుగుదొడ్ల నిర్మాణంలో నిర్దేశించిన లక్ష్యాన్ని సాధించాలని ఆదేశించారు.

11 నుంచి పల్లె నిద్ర

మరుగుదొడ్ల నిర్మాణం వేగవంతం చేసేందుకు జనవరి నుంచి పల్లెనిద్ర చేపడుతున్నానని కలెక్టర్ తెలిపారు. ఈ ఏడాది మార్చి నాటికి లక్ష్యం పూర్తి చేసేందుకు ఈనెల 11 నుంచి పల్లె నిద్రను తాను, జేసీ, జేసీ–2, సీఈఓ, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఈ, ప్రొటోకాల్ స్థాయి అధికారులు చేపడతామన్నారు.

'జన్మభూమి'కి పకడ్బందీ ఏర్పాట్లు

అనంతపురం అర్బన్:

జిల్లాలో జనవరి 2వ తేదీ నుంచి 11వ తేదీ వరకు ఐదవ విడత జన్మభూమి– మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశామని కలెక్టర్ జి.వీరపాండియన్ చెప్పారు. గత జన్మభూమి కార్యక్రమాల మాదిరిగా కాకుండా ఈ సారి భిన్నంగా నిర్వహిస్తున్నామన్నారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు కార్యక్రమం జరుగుతుందన్నారు. ఆదివారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో కలెక్టర్ విలేకరులతో మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా 1,003 గ్రామ పంచాయతీలు, 373 మునిసిపల్ వార్డుల్లో జన్మభూమి సభలు జరుగుతాయని కలెక్టర్ తెలిపారు. జన్మభూమి నిర్వహణకు పంచాయతీల్లో 132 బృందాలు, మునిసిపల్ వార్డులకు 45 బృందాలను ఏర్పాటు చేశామన్నారు. జన్మభూమి గ్రామ సభల్లో 9,816 మందికి రేషన్‌కార్డులు పంపిణీ చేస్తామన్నారు. 6,698 మందికి ఇళ్ల పట్టాలను అందజేస్తామన్నారు. నియోజకవర్గానికి 2 వేలు చెప్పున 14 నియోజకవర్గాలకు 28 వేల పింఛన్లు లబ్ధిదారులకు ఇస్తామన్నారు. చంద్రన్న బీమా కింది 402 క్లెయిములకు రూ. 6.17 కోట్లు చెల్లిస్తామన్నారు. 1,19,234 మందికి స్కాలర్ షిప్ కింద రూ.30.36 కోట్లు పంపిణీ చేస్తామన్నారు. అలాగే లబ్ధిదారులకు ఆస్తుల పంపిణీ కార్యక్రమం ఉంటుందన్నారు. గతంలో మాదిరిగా కాకుండా ఈ సారి ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఒకే పంచాయతీలో గ్రామసభ జరుగుతుందన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన పది అంశాలపై చర్చ ఉంటుందన్నారు. 11వ తేదీన మండల కేంద్రంలో జన్మభూమి కార్యక్రమం , బహిరంగ సభ తరహా నిర్వహిస్తామన్నారు.







సరుకులను ఎస్‌ఓలే కొనుగోలు చేయాలి

అనంతపురం ఎడ్యుకేషన్: జిల్లాలోకి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలకు (కేజీబీవీ) నిత్యావసర సరుకులు సరఫరా చేస్తున్న ఏజెన్సీలను రద్దు చేయడంతో తాత్కాలికంగా స్పెషలాఫీసర్లే నేరుగా స్థానికంగా కొనుగోలు చేయాలని ఎస్‌ఎస్‌ఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ సుబ్రమణ్యం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు కలెక్టర్ వీరపాండియన్ ఉత్తర్వులు జారీ చేశారని పేర్కొన్నారు. సోమవారం నుంచి ఎస్‌ఓలే కొనుగోలు చేయాలని పీఓ సూచించారు. ఏపీ సోషియల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలల్లో అమలు చేస్తున్న కొనుగోలు కమిటీ ఆమోదం తెలిపిన ధరల ప్రకారం బిల్లులు చెల్లిస్తామన్నారు.

ఉపాధి నిధులతో శ్మశాన వాటికల అభివృద్ధి

అనంతపురం టౌన్: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో ఎస్సీ, ఎస్టీ కాలనీలకు శ్మశాన వాటికలను ఏర్పాటు చేసి అభివృద్ధి చేయనున్నట్లు డ్వామా పీడీ జ్యోతి బసు తెలిపారు. ఆదివారం డ్వామా కార్యాలయంలో సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన్మభూమి మా ఊరు కార్యక్రమాల్లో ఉపాధి పథకం పనులపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు గ్రామాల అభివృద్ధిపై చేపడుతున్న కార్యక్రమాలను వివరించాలన్నారు. వీటితో పాటు వ్యక్తిగత మరుగుదొడ్లపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. జన్మభూమి కార్యక్రమంలో అధికారులు పాల్గొనాలని సూచించారు.



ఎ.పి. సర్వశిక్షా అభియాన్, అనంతపురము

టెండరు ప్రకటన

ఆర్.సి. నం. 455/బి3/ఎ.పి., ఎస్.ఎస్.ఎ/టి.ఎల్.ఎం.,/2017

సర్వశిక్షా అభియాన్, ఎపి., ఎస్.ఎస్.ఎ, అనంతపురము పరిధిలో గల ప్రాథమిక / ప్రాథమికోన్నత పాఠశాలల్లో Teaching at the Right Level (TaRL) / Ananda Lahari Abhyasan (ALA) / PINDICS కార్యాక్రమమును నిర్వహించుటకు అవసరమగు బోధనా సామాగ్రిని ముద్రించి 63 మండల కేంద్రాలకు సరఫరా చేయుటకు అర్హత కలిగిన ప్రింటర్ల నుండి సీల్డ్ టెండర్లను ఆహ్వానించడమైనది.

టెండరు దాఖలు చేయకోరువారు రూ. 2000/- జిల్లా కలెక్టరు మరియు ఛైర్మన్, ఎపి., సర్వశిక్షా అభియాన్, అనంతపురము వారి పేరున ఏదైన జాతీయ బ్యాంకు యొక్క డిమాండ్ డ్రాఫ్ట్‌ను జిల్లా పథక కార్యాలయము. సర్వశిక్షా అభియాన్, అనంతపురము నందు సమర్పించి టెండరు షెడ్యూల్‌ను సమర్పించవలెను.

1. టెండరు షెడ్యూల్ కొనుగోలు మరియు పొందుటకు ఆఖరి తేది : 01-01-2018
2. టెండరు దాఖలు చేయుటకు ఆఖరి తేది : 08-01-2018 సా॥ 5-00 గంటల వరకు
3. జిల్లా స్థాయి కొనుగోలు కమిటీచే టెండరు తెరచు తేది : 10-01-2018 సా॥ 6-00 గంటలకు.

ఇతర వివరముల కొరకు జిల్లా పథక కార్యాలయము, సర్వశిక్షా అభియాన్, అనంతపురము కార్యాలయము నందు పనివేళలలో సంప్రదించవచ్చును.

Website : possaananthapuramu.blogspot.in

సం/- జాయింట్ కలెక్టర్, అనంతపురము.

(Dwaraka) https://t.me/telugudailynews

ఏడుగురి అరెస్ట్

గుట్కా ముఠా అరెస్ట్

ఎస్కేయూ: అక్రమంగా గుట్కాను రవాణా చేయడమే కాక గుట్టుగా విక్రయిస్తున్న ముఠా సభ్యులను రాప్తాడు పోలీసులు ఆదివారం అరెస్ట్ చేశారు. పట్టుబడిన వారిలో ధర్మవరానికి చెందిన జి.శ్రీనివాసులు, ఆర్.ఉమాపతి, అంకె మురళి, ఎం. అరవిందగుప్తా, పి.గంగాధర్, కర్నూలుకు చెందిన కె.వెంకటేశ్వర్లు, ఎం.నాగప్రసాద్ ఉన్నారు. వీరి నుంచి రూ. 4.50 లక్షలతో పాటు, 44 బస్తాల గుట్కా, బొలేరో వాహనం, ఒక స్విఫ్ట్ డిజైర్ కారు స్వాధీనం చేసుకున్నారు. నిందితుల వివరాలను అనంతపురం డీఎస్పీ వెంకట్రావు ఆదివారం విలేకరుల సమావేశంలో వెల్లడించారు. బెంగళూరులో గుట్కా సరఫరా చేస్తున్న గౌడ అనే వ్యక్తితో జి. శ్రీనివాసులు పరిచయం పెంచుకుని నిత్యమూ అక్కడి నుంచి గుట్కా బస్తాలను దిగుమతి చేసుకునేవాడు. ఈ సరుకును కర్నూలుకు చెందిన వెంకటేశ్వర్లు, ప్రసాద్ సరఫరా చేసేవారు. దిగుమతి చే సుకున్న గుట్కాని అధిక లాభానికి వీరు విక్రయించి సొమ్ము చేసుకునేవారు. వీరికి వాహనాలను ధర్మవరానికి చెందిన అంకె మురళి, ఉమాపతి సమకూర్చి తామే డ్రైవర్లుగా ఉంటూ ఒక్కో ట్రిప్‌కు రూ.10 వేలు తీసుకునేవారు. గుట్కా తరలిస్తున్న వాహనానికి ముందు వాహనంలో ఎస్కార్ట్‌గా అరవిందగుప్తా, గంగాధర్ వెళ్లేవారు. బెంగళూరు నుంచి గుట్కా బస్తాలను తీసుకు వచ్చి 44వ జాతీయ రహదారి వద్ద గొల్లపల్లి బ్రిడ్జి వద్ద కర్నూలుకు చెందిన వారికి అప్పగిస్తుండగా పోలీసులు రెడ్‌హ్యాండెడ్‌గా అరెస్ట్ చేసినట్లు డీఎస్పీ వివరించారు. విలేకరుల సమావేశంలో ఇటుకలపల్లి సీఐ రాజేంద్రనాథ్ యాదవ్, ఎస్ఐ అబ్దుల్ కరీం, రాప్తాడు ఎస్ఐ ధరణిబాబు పాల్గొన్నారు.


వివరాలు వెల్లడిస్తున్న అనంతపురం డీఎస్పీ వెంకట్రావు

టెట్, డీఎస్సీ అవకాశం కల్పించాలి

- ఏపీ హిందీ ప్రచార సభ కార్యదర్శి

అనంతపురం న్యూసిటీ: రాష్ట్ర వ్యాప్తంగా 2017–18 విద్యా సంవత్సరానికి సంబంధించి హిందీ పండిట్ శిక్షణ పొందుతున్న అభ్యర్థులకు టెట్, డీఎస్సీ రాసే అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని ఏపీ హిందీ ప్రచార సభ కార్యదర్శి ఎస్ గైబువల్లి డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. నాలుగు నెలల్లో అభ్యర్థుల విద్యా సంవత్సరం పూర్తి కానుందని, వారి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

టీడీపీ నేత బెదిరిస్తున్నారు

- రక్షణ కోరిన శ్రీరామ్‌చౌదరి

గుంతకల్లు: తనను, తన కుటుంబాన్ని చంపుతామని టీడీపీ నేత ఆకుల నాగరాజు బెదిరిరస్తున్నాడని రైల్వే కాంట్రాక్టర్ శ్రీరామ్‌చౌదరి, ఆయన భార్య నాగమణి గౌడ్ వాపోయారు. ఆదివారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. ఆదివారం ఉదయం తమ కుమారుడిని ట్యూషన్‌కు వదిలేందుకు వెళుతుండగా ఆకుల నాగరాజు అటకాయించి 'ఎమ్మెల్యేలపై కేసు ఎలా పెడతావ్.. వెంటనే విత్‌డ్రా చేసుకోకపోతే నిన్ను, నీ కుటుంబాన్ని కిడ్నాప్ చేసి హతమారుస్తా' అంటూ బెదిరించినట్లు వివరించారు. ఘటనపై 100కి ఫిర్యాదు చేయడంతో ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్‌కు పిలిపించి విచారణ చేశారని తెలిపారు. తన కుటుంబానికి టీడీపీ నేతల నుంచి ప్రాణహాని ఉందని, రక్షణ కల్పించాలని పోలీసులను కోరినట్లు పేర్కొన్నారు.

బెదిరింపులు అవాస్తం

శ్రీరామ్‌చౌదరిని ఆకుల నాగరాజు బెదిరించింది అవాస్తవమని వన్‌టౌన్ ఎస్ఐ వెంకట ప్రసాద్ తెలిపారు. శ్రీరామ్ చౌదరిని స్టేషన్‌కు పిలిపించి విచారణ చేసినట్లు పేర్కొన్నారు. వాస్తవానికి శ్రీరామ్ చౌదరి రన్నింగ్ రూం కాంట్రాక్ట్ పని చేసే సమయంలో పాల వ్యాపారి ఆకుల నాగరాజుకు రూ. 3 లక్షల వరకు బకాయి పడ్డారన్నారు. అప్పు ఇవ్వకుండా కేసులో తన పేరు ఎలా చేర్చావంటూ శ్రీరామ్‌చౌదరిని అతను నిలదీశారన్నారు. బెదిరించారనడం అవాస్తవమని తేల్చి చెప్పారు.

















(Dwaraka) https://t.me/telugudailynews

Praja Sankalpa Yaatra

కొండంత ఓదార్పు



పెద్దమ్మకు ధైర్యం చెబుతున్న జగన్

పెద్ద దిక్కు నువ్వే



అవ్వ సమస్యను ఆలకిస్తూ..

సంతోషాల సెల్ఫీ



జగనన్నతో సెల్ఫీ

అన్న దీవెన



చిన్నారికి నామకరణం చేసి..
చెల్లెమ్మను ఆశీర్వదిస్తూ..



నవ సంకల్పం

నోటమాటరాని రైతులు
'పట్టు' తప్పుతున్న అన్నదాతలు
అప్పుల కుంపటిలో అక్కాచెల్లెమ్మలు
వైద్యానికి దూరమవుతున్న బడుగు జీవులు
పింఛన్ కోసం ఎదురు చూస్తున్న అవ్వాతాతలు..
కరువు నేలపై కంటికి కన్పించే దృశ్యాలు.



కొత్త ఏడాది సరికొత్తగా ఉండాలని..
సమస్యలన్నీ సమసిపోవాలని..
కర్షకుల కష్టాలు తొలగిపోవాలని..
రాజన్న కలలు నెరవేరాలని..
నవ సంకల్పంతో అడుగులేస్తున్న జగనన్నకు జనం బ్రహ్మరథం పట్టారు. ప్రజా సంకల్పయాత్రలో భాగంగా మూడో రోజు ఆదివారం జననేతకు తంబళ్లపల్లె నీరాజనం పలికింది.



అన్నయ్య దీవెన : చెల్లెమ్మలను ఆప్యాయంగా పలకరిస్తున్న జగనన్న

చిట్టి తల్లికి నామకరణం



చిన్నారికి విజయమ్మ అని నామక...
వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి



సంఘ మిత్రల సమస్యలు వింటూ..

కొండంత ఆసరా..



అవ్వా.. మీ వెంటే ఉంటా..

జగనానందం



జగన్‌ను చూసేందుకు మేడలెక్కిన అభిమానులు





ఆరోగ్యంపై ఆరా



కన్నీళ్లు తుడుస్తూ..

భవిష్యత్‌కు భరోసా



రాజన్న బిడ్డను చూసి ఆనందం

ఆప్యాయతకు అండ



కష్టాలు వింటూ ..

విరిసి..మురిసి

పూల బాటలో పాదయాత్ర





(Dwaraka) https://t.me/telugudailynews

...రణం చేస్తున్న



అన్నయ్యతో చెల్లెమ్మలు



నిఘా నీడ : డ్రోన్ కెమెరాలతో పరిశీలన





మహా నివాళి: వైఎస్ రాజశేఖర రెడ్డి విగ్రహానికి నివాళులు అర్పించేందుకు వెళుతున్న జగన్‌మోహన్ రెడ్డి



ఓటేయలేదని..



'అయ్యా.. రెండేళ్ల క్రితం నాకు యాక్సిడెంట్ అయ్యి కాలు విరిగింది. ఆస్పత్రికి వెళితే కాలు తీసేసినారు. తిండి కూడా లేకుండా అల్లాడతా ఉండా. పింఛన్ కోసం రెండుసార్లు జన్మభూమిలో కాగితాలిచ్చినా. ఓసారి పేరు కూడా వచ్చింది. కానీ నేను టీడీపీ వాడిని కాదని పింఛన్ ఆపేసినారు' అంటూ తంబళ్లపల్లెలోని రేణిమాకులపల్లెకు చెందిన జబ్బార్ వాపోయాడు. మీరే న్యాయం చేయాలంటూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని అభ్యర్థించాడు. రేణిమాకులపల్లెకు చెందిన 48 ఏళ్ల మహబూబ్‌బాషా మాట్లాడుతూ తనకు పుట్టిన కొన్నాళ్లకే రెండు కాళ్లూ పనిచేయడం మానేశాయని, పింఛన్ ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నట్లు వాపోయాడు.

– చిత్తూరు అర్బన్

'పట్టు'తప్పతున్నాం!



'పక్కనున్న కర్ణాటక రాష్ట్రంలో పట్టు రైతులకు గవర్నమెంటు మంచి ఇన్‌సెంటివ్ ఇస్తా ఉండాది. మన ప్రభుత్వం ఏమీ పట్టించుకోవడం లేదు. రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. ఏటా ఆరు పంటలు వేస్తా ఉండాం. ఎప్పుడూ రైతు అడిగిన ధర ఇవ్వలేదు. పట్టు గూళ్లు అమ్మితే.. కష్టం కూడా దక్కేదిలేదు. మీరు పెద్ద మనసు చేసుకుని పట్టుగూళ్లకు రూ.వంద ఇన్‌సెంటివ్ ఇస్తే మాబోటి రైతులకు ఎంతో మేలు జరుగుతుంది..' అంటూ ప్రతిపక్ష నేత జగన్‌మోహన్‌రెడ్డిని మదనపల్లె కోళ్ల బైలుకు చెందిన అక్కుల్‌రెడ్డి కోరారు.

– చిత్తూరు అర్బన్

ప్రశ్నిస్తే అరెస్టులు



'అన్నా.. 18 ఏళ్లుగా వెలుగు పథకంలో పనిచేస్తున్నాం. ఇప్పుడు సంఘమిత్రలుగా ఉన్నాం. ప్రభుత్వం చేపట్టే ప్రతి ఒక్క పనినీ ప్రజల్లోకి తీసుకెళ్తున్నాం. ప్రతి పల్లెకూ తిరుగుతున్నాం. కానీ మాకిచ్చేది నెలకు రూ.1,250లే. అది కూడా గ్రామ సంఘం నుంచి తీసుకోమంటా ఉండారు. కనీసం ఉద్యోగ భద్రత లేదు. దానిక్కూడా బాధ లేదు. మమ్మల్ని మనుషులుగా గుర్తిస్తేచాలు. మా డిమాండ్లపై ప్రభుత్వాన్ని నిలదీద్దీమన్నా.. ధర్నా చేద్దామనుకున్నా వెంటనే అరెస్టు చేసేస్తా ఉండారు. ఇదేం పద్ధతన్నా' అంటూ తంబళ్లపల్లె మండలం ఎర్రసానిపల్లెకు చెందిన మహిళలు ప్రతిపక్ష నేత జగన్‌మోహన్‌రెడ్డికి విన్నవించారు. సంఘమిత్ర వ్యవస్థను పటిష్టం చేయాలని, నెలకు రూ.15 వేల వేతనం ఇవ్వాలని కోరారు.

– చిత్తూరు అర్బన్

బాబు మోసం



'డ్వాక్రా రుణాల మాఫీ పేరిట సీఎం చంద్రబాబు మహిళా లోకాన్ని మోసం చేశారు. ఇప్పుడు పసుపు కుంకుమ పేరుతో మూడు వేల రూపాయలిచ్చి, అదికూడా అకౌంట్లో నుంచి డ్రా చేసుకోకూడదని ఆంక్షలు పెట్టారు. పావలా వడ్డీ కూడా రద్దు చేయలేదు. వాటిపై రూ.1.5 పైసలు వడ్డీ కడుతున్నాం' అంటూ జల్లావారిపల్లెకు చెందిన గణేష్ మహిళా సంఘ సభ్యురాలు సరస్వతమ్మ ఆగ్రహం వ్యక్తం చేశారు. పాదయాత్రలో పాల్గొన్న మహిళలు జగన్‌మోహన్ రెడ్డికి కష్టాలు తెలియజేశారు.

– తంబళ్లపల్లె



* ఖరీఫ్‌లో రాయితీతో రైతులకు పంపిణీ
* కదిరి వ్యవసాయ పరిశోధన కేంద్రంలో విత్తన రకం అభివృద్ధి
* వ్యవసాయశాఖ జేడీ పీవీ శ్రీరామమూర్తి


పీవీ శ్రీరామమూర్తి



వచ్చేస్తోంది కే-9 రకం వేరుశనగ

అనంతపురం అగ్రికల్చర్:

వచ్చే ఖరీఫ్‌లో కే–6తో పాటు కే–9 రకం వేరుశనగను కూడా రాయితీతో రైతులకు పంపిణీ చేయడానికి చర్యలు తీసుకుంటామని వ్యవసాయశాఖ జేడీ పీవీ శ్రీరామమూర్తి పేర్కొన్నారు. కదిరి వ్యవసాయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలు అభివృద్ధి చేసిన కదిరి–9 (కే–9) వేరుశనగ బెట్టకు తట్టుకుంటుందన్నారు. దీంతో ఏటా ఒకే రకం కే–6 కాకుండా వచ్చే ఖరీఫ్‌లో కే–9, నారాయణి, ట్యాగ్ లాంటి మరికొన్ని కొత్త రకాలను కూడా ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

బెట్టను తట్టుకొనే కే-9 రకం వేరుశనగ

ఇది ఒక రకంగా తీగ రకం వేరుశనగ. ఆకులు చిన్నవిగా, మందంగా, ముదురు ఆకుపచ్చ రంగులో ఉంటాయి. అందువల్ల ఎండకు బాగా తట్టుకుంటుంది. రెమ్మలు దళసరంగా ఉంటాయి. ఎండిన తర్వాత కూడా లొత్తగా కాకుండా గట్టిగానే ఉంటుంది. కీలకమైన పూత దశలో కూడా 45 రోజుల వరకు వర్షాలు లేకున్నా బెట్టను తట్టుకుని నిలబడుతుంది. ఆ తర్వాత వర్షానికి వెంటనే తేరుకోగలదు.

తెగుళ్లు తక్కువ..దిగుబడి ఎక్కువ

తెగుళ్లు తట్టుకునే శక్తి ఎక్కువ. ఆకుముడుత, ఆకుమచ్చ తెగుళ్లు సోకే అవకాశం చాలా తక్కువ. తీగరకం మాదిరిగా కాయలు కొమ్మల చివర వరకు ఊడలు దిగి కాస్తాయి. కొమ్మలను ఊడదశలో (40 నుంచి 50 రోజుల్లో) తడికెతో తొక్కి నేలకు దగ్గర చేస్తే దిగుబడులు పెరిగే అవకాశం ఉంది. ప్రకృతిపరమైన ఇబ్బందుల వల్ల పంట సకాలంలో తీయలేకపోయినా, నిద్రావస్థ దశ ఉన్నందున ముదిరిన కాయలు ఎట్టి పరిస్థితుల్లోనూ మొలకలు రావు. తీగరకం కావడంతో రెమ్మలు భూమిపైకి పాకుతాయి. నీటి ఆధారంగా సాగు చేసే ప్రాంతాల్లో ఇరుసాళ్లలో వేయకూడదు. ఎకరాకు 50 నుంచి 60 కిలోల విత్తనం అవసరం. పంట కాలం 120 నుంచి 130 రోజులు. పంట తొలగించేదాకా ఆకులు రాలవు. పశుగ్రాసం ఎక్కువగానూ, నాణ్యంగానూ ఉంటుంది. నూనె శాతం కూడా ఎక్కువే.

జాగ్రత్తలు తీసుకోవాలి

కే–9 తీగజాతి వేరుశనగ కావడం, విత్తనం 30 రోజుల పాటు నిద్రావస్థలో ఉంటుంది. దీంతో పంట తొలగించిన వెంటనే అదే విత్తనాన్ని సాగు చేస్తే మొలకశాతం తగ్గిపోతుంది. ఒక వేళ అదే విత్తనాన్ని వేయాలనుకుంటే యంత్రాల్ ద్రావణం ద్వారా నిద్రావస్థను తొలగించాలి. ఈ రసాయన మందు అన్ని చోట్ల లభ్యమవుతుంది. పండ్లను తొందరగా మాగడానికి ఈ మందును వినియోగిస్తారు. 100 కిలోల విత్తనానికి 100 మి.లీ మందు 200 లీటర్ల నీటికి కలిపి 12 గంటల పాటు డ్రమ్ములో ఉంచాలి. తర్వాత తడి ఆరేవరకు అంటే ఒకట్రెండు గంటలు నీడలో అరబెట్టి విత్తుకోవాలి.

జిల్లా సీనియర్ ఫుట్‌బాల్ జట్టు ఎంపిక

అనంతపురం సప్తగిరి సర్కిల్: సీనియర్ ఫుట్‌బాల్ జిల్లా జట్టు ఎంపికను స్థానిక అనంత క్రీడా మైదానంలోని ఫుట్‌బాల్ మైదానంలో ఆదివారం నిర్వహించారు. క్రీడాకారులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించి, ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను తుది జట్టులో ఎంపిక చేయనున్నట్లు జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శి నాగరాజు తెలిపారు. ఎంపికైన జిల్లా జట్టు జనవరి 2 నుంచి 4 వరకు కృష్ణా జిల్లా మైలవరంలో జరిగే అంతర్ జిల్లాల సీనియర్ ఫుట్‌బాల్ టోర్నీలో జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తుందన్నారు. ఈ జట్టుకు కోచ్, మేనేజర్‌గా రియాజ్ వ్యవహరించనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీటీ స్పోర్ట్స్ డైరెక్టర్ నిర్మల్‌కుమార్, జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు వేణుగోపాల్, ట్రెజరర్ భాస్కర్‌రెడ్డి, సహాయ కార్యదర్శి ఈరన్నగౌడ్, ఆర్డీటీ ఫుట్‌బాల్ కోచ్ దాదాఖలందర్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపికైన జట్టు: సురేంద్ర, నారాయణస్వామి, మంజునాథ్, హిందూకుమార్, కిశోర్‌బాబు, రవి, వంశీకృష్ణ, పవన్, మహేష్, అజిత్, సలీం, మోహన్, చిన్నరాజ, శివకుమార్, ఈశ్వరప్రసాద్, సాయికుమార్, మణికంఠ, రియాజ్, సోమేష్, సునీల్‌కుమార్.

కొండను కొల్లకొడుతున్నారు!

* పేదలకు పట్టాల పేరుతో అక్కమాంబకొండలో ఐదెకరాల్లో చదును
* అధికార పార్టీ నేతల కనుసన్నల్లోనే..
* అడ్డుకున్న వైఎస్సార్‌సీపీ, ప్రజాసంఘాలు


యంత్రాన్ని అడ్డుకుంటున్న వైఎస్సార్‌సీపీ, ప్రజా సంఘాల నాయకులు

కళ్యాణదుర్గం : అధికార పార్టీ నాయకుల అక్రమాలకు అడ్డు అదుపూలేకుండా పోతోంది. రూ.కోట్ల విలువైన అక్కమాంబ కొండ పోరంబోకు స్థలాన్ని కాజేసేందుకు అధికార పార్టీ ముఖ్య నేతల కనుసన్నల్లో వ్యూహం రచించారు. మాజీ ము న్సిపల్ చైర్మన్ వైపీ రమేష్‌కు చెందిన యంత్రాలతో చదును చేస్తుండటం విమర్శలకు తావిస్తోంది.

కళ్యాణదుర్గం అక్కమాంబ కొండను అధికార పార్టీ నేతలు రెండు రోజులుగా ప్రొక్లెయిన్లతో చదును చేస్తున్నారు. ఐదెకరాల కొండ స్థలాన్ని చదును చేసి ప్లాట్లు ఏర్పాటు చేస్తే సుమారు రూ.2 కోట్ల మేర నేతలు జేబులు నింపుకునేందుకు వ్యూహం పన్నినట్లు తెలుస్తోంది. కొండ ప్రాంతంలో సెంటు స్థలం రూ.3 లక్షల నుంచి రూ.4 లక్షల ధర పలుకుతోంది.

గతంలోనూ పురాతన ఆనవాళ్లు ధ్వంసం :

ఎమ్మెల్సీ పయ్యావుల కేశవ్ అనుచరుడు కొండ ముందు భాగాన స్థలం కొనుగోలు చేసి, రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం పురాతన ఆనవాళ్లను ధ్వంసం చేశారు. వివాదాస్పదం కావడంతో అప్పట్లో మిన్నకుండి పోయారు. అదే స్థలాన్ని టీడీపీ నాయకులు కొనుగోలు చేసి, లేఔట్ ఏర్పాటు చేసి రూ.కోట్లు సొమ్ము చేసుకున్నారు. వ్యతిరేకత రావడంతో రైల్వే స్టేషన్ సమీపంలోని అక్కమాంబ ఆలయ స్థలాన్ని స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.దేవీరమ్మ కాలనీ సమీపంలో మండల స్థాయి ఓ ప్రజాప్రతినిధి, మున్సిపాలిటీ పరిధిలోని చోటామోటా టీడీపీ నాయకులు మున్సిపల్ కార్యాలయంలో పని చేసే ఓ అధికారి ఏకంగా కబ్జా చేసి భవనాలు నిర్మిస్తున్నారు. ఇటీవలే మరో ప్రజాప్రతినిధి భర్త మున్సిపల్ సిబ్బందికి స్థలాల కోసం యంత్రాలతో పునాదులు తవ్వకొని వివాదానికి తెరలేపారు.

అధికారులు చోద్యం : మున్సిపాలిటీలో కొండ స్థలాలు, ప్రభుత్వ స్థలాలను అధికార పార్టీ నాయకులు కొల్లగొడుతున్నా రెవె న్యూ, మున్సిపల్ అధికారులు చోద్యం చూస్తున్నారు.

అడ్డుకున్న వైఎస్సార్‌సీపీ, ప్రజా సంఘాలు :

అక్కమాంబ కొండ వద్ద యంత్రాలతో స్థలాన్ని చదును చేయడానికి కొండ తవ్వుతుండగా వైఎస్సార్‌సీపీ, ఎమ్మార్పీఎస్, జీఎస్ఎస్ నాయకులు అడ్డుకున్నారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్లు గోపారం శ్రీనివాసులు, గుద్దెళ్ల నాగరాజు, ప్రచార కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరేంద్రరెడ్డి, ఎస్సీసెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రామచంద్ర, రాజు, జీఎస్ఎస్ జిల్లా నాయకుడు రాజునాయక్, ఎమ్మార్పీఎస్ నాయకులు విజయ్, గోవిందు, వైఎస్సార్‌సీపీ నాయకులు పందామ రెడ్డి, ఆనంద్ అడ్డుకున్నారు.

పేదలకు పట్టాల కోసమే..

జన్మభూమి – మాఊరు కార్యక్రమంలో భాగంగా పేదలకు పట్టాలు ఇవ్వడానికి కొండ పోరంబోకు స్థలంలో చదును చేస్తున్నాం. ఇందులో కబ్జాలు జరుగుతున్నాయడం వాస్తవం కాదు. అక్కమాంబ కొండ స్థలం, మల్లాపురం గ్రామ సమీపంలోని రెండు చోట్ల 14 ఎకరాల్లో పేదలకు పట్టాలు ఇవ్వడానికి సిద్ధం చేస్తున్నాం.

– తహసీల్దార్, శ్రీనివాసులు

వామ్మో.. చలి చంపేస్తోంది

* అగళిలో 11.1 డిగ్రీలు కనిష్టం

అనంతపురం అగ్రికల్చర్ :చలి తీవ్రత కొనసాగుతోంది. ఆదివారం అగళి మండలంలో 11.1 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. మడకశిర 11.5 డిగ్రీలు, తనకల్లు 11.9 డిగ్రీలు, పెనుకొండ 12.4 డిగ్రీలు, రొద్దం 12.6 డిగ్రీలు, సోమందేపల్లి 12.7 డిగ్రీలు, కళ్యాణదుర్గం 12.8 డిగ్రీలు, రాయదుర్గం 12.9 డిగ్రీలు నమోదైంది. మిగతా మండలాల్లో 13 నుంచి 17 డిగ్రీలు కనిష్టం, గరిష్ట ఉష్ణోగ్రత 28 నుంచి 30 డిగ్రీల మధ్య కొనసాగింది. గాలిలో తేమ ఉదయం 72 నుంచి 90, మధ్యాహ్నం 32 నుంచి 45 శాతం మధ్య రికార్డయ్యింది. ఆగ్నేయ గాలులు గంటకు 5 నుంచి 10 కిలో మీటర్ల వేగంతో వీచాయి.

‘జన్మభూమి’లో సమస్యలు తలెత్తరాదు

* ఉద్యానశాఖ డీడీ బీఎస్ సుబ్బరాయుడు ఆదేశం


ఏడీ, హెచ్‌వోలతో సమావేశమైన ఉద్యానశాఖ డీడీ బీఎస్ సుబ్బరాయుడు

అనంతపురం అగ్రికల్చర్: ఈనెల 2 నుంచి జరగనున్న ‘జన్మభూమి–మా ఊరు’ కార్యక్రమంలో ఉద్యానశాఖకు సంబంధించిన సమస్యలు తలెత్తకుండా అవసరమైన నివేదికలతో సిద్ధంగా ఉండాలని డీడీ బీఎస్ సుబ్బరాయుడు ఆదేశించారు. ఆదివారం స్థానిక ఉద్యానశాఖ కార్యాలయంలో ఏడీ–1 జి.సతీష్, అనంతపురం హెచ్‌వో హరినాథరెడ్డితో పాటు మరికొందరు అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. అనంతపురం, పెనుకొండ ఉద్యానశాఖ డివిజన్ల పరిధిలో మండలాల వారీగా అమలు చేసిన ఉద్యాన పథకాలు, వివరాలతో కూడిన నివేదికలు సిద్ధం చేయాలన్నారు. అలాగే వివిధ పంటలకు ఆశించే చీడపీడలు, వాటి సలహాలతో కూడిన ఫ్లెక్సీలు ఉంచాలని ఆదేశించారు. ఈ ఏడాది రూ.66 కోట్ల బడ్జెట్‌తో ఎంఐడీహెచ్, స్టేట్‌ప్లాన్, ఆర్‌కేవీవై కింద అమలు చేస్తున్న పథకాలు, లబ్ధిదారుల వివరాలు, ఇప్పటివరకు సాధించిన ప్రగతి నివేదికలు అందుబాటులో ఉండాలన్నారు. మూడేళ్లుగా వివిధ పథకాల కింద ఖర్చుపెట్టిన వివరాలు కూడా సిద్ధం చేసుకోవాలన్నారు. ఎంపీఈవోలు, హెచ్‌వోలు ఎక్కడికక్కడ జన్మభూమిలో పాల్గొనేలా ఏడీలు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

కటకటాల్లోకి వంచకుడు

* ప్రేమ పేరుతో వంచన..
* గర్భవతిని చేసి.. పెళ్లికి నిరాకరించి
* మకాం మార్చి తప్పించుకు తిరుగుతున్న నిందితుడి అరెస్ట్


నిందితుడి అరెస్ట్ వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ వెంకటరమణ

పెనుకొండ : యువతిని ప్రేమిస్తున్నానని చెప్పి.. మాయమాటలతో లోబర్చుకొని గర్భవతిని చేసి, పెళ్లి చేసుకోకుండా ప్లేటు ఫిరాయించిన ఆటోడ్రైవర్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఎస్సీ, ఎస్టీ విభాగం డీఎస్పీ వెంకటరమణ ఆదివారం సాయంత్రం మీడియాకు వెల్లడించారు. మండలంలోని ఓ గ్రామానికి చెందిన యువతి ఇంటర్ వరకు చదువుకుంది. తండ్రి చనిపోయాడు. తల్లి ఆమెకు దూరంగా ఉంది. సోదరుడి సంరక్షణలో ఉన్న ఆ యువతిని రాంపురానికి చెందిన ఆటోడ్రైవర్ రాజు ప్రేమ పేరుతో ముగ్గులోకి దింపాడు. తనకు పెళ్లి కాలేదని నమ్మబలికాడు. శారీరకంగా వాంఛ తీర్చుకున్నాడు. యువతి గర్భం దాల్చింది. వివాహం చేసుకుందామని అడిగితే.. తనకు ఇదివరకే పెళ్లయిందని పిడుగులాంటి వార్త చెప్పాడు. అనంతరం భార్యతో కలిసి హిందూపురానికి మకాం మార్చేశాడు. డిసెంబర్ 28న యువతి కడుపునొప్పి అని సోదరుడికి తెలపడంతో వెంటనే అతను అనంతపురం ఆస్పత్రికి తీసుకెళ్లగా ఆ యువతికి ప్రసవం నొప్పులు వచ్చినట్లు వైద్యులు తెలియజేశారు. అనంతరం ఆ యువతి పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. విషయం తెలుసుకున్న పోలీసులు ఆదివారం రాంపురంలో ఉన్న నిందితుడు ఆటోడ్రైవర్ రాజును అరెస్ట్ చేశారు. కోర్టులో హాజరుపరచగా మెజిస్ట్రేట్ రిమాండ్‌కు ఆదేశించినట్లు డీఎస్పీ తెలిపారు. ఎస్ఐ జనార్ధన్, సిబ్బంది పాల్గొన్నారు.

(Dwaraka) https://t.me/telugudailynews

హత్య కుట్ర నిందితుల అరెస్ట్

ధర్మవరం అర్బన్:

వైఎస్సార్‌సీపీ నేత వడ్డే శీనా హత్యకు కుట్ర పన్నిన కేసులో నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఆదివారం ధర్మవరం పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఇన్‌చార్జ్ డీఎస్పీ రామవర్మ మీడియాకు వెల్లడించారు. పట్టణంలోని బోయ వీధిలో నివసిస్తున్న వడ్డే శీనా సమీప బంధువు అయిన కుంచపు ఉపేంద్ర చిన్న తాత చిన్న వెంకటేషుకు చెందిన ఇంటిని వడ్డే శీనా రూ.3లక్షలకు రిజిష్టర్ ఆయకం పెట్టుకున్నాడు. ఈ ఇంటి విషయంలో ఉపేంద్ర, వడ్డే శీనాల మధ్య కొన్నేళ్లుగా గొడవలు జరుగుతున్నాయి. ఎలాగైనా వడ్డే శీనాను అడ్డు తొలగించుకోవాలని ఉపేంద్ర కుట్రపన్నాడు. ఇందుకు తన అత్తగారి ఊరైన చిత్తూరు జిల్లా మదనపల్లిలో స్నేహితుల సహకారం తీసుకున్నాడు. ఈనెల 23న ఐదుగురు స్నేహితులతో కలసి ధర్మవరానికి వచ్చి వడ్డే శీనా ఇంటిపై బాంబులతో దాడి చేశాడు. పొరపాటున సమీపంలో ఉన్న చిన్న రాజా ఇంటి ముందు మూడు బాంబులు పేలాయి. బాంబుల శబ్దానికి జనం రావడంతో నిందితులు అక్కడి నుంచి పరారయ్యారు. ఉపేంద్రపై అనుమానం రాలేదని తెలుసుకుని మరోసారి వడ్డే శీనా హత్యకు కుట్రపన్నాడు. అప్పటికే పోలీసులు పూర్తి సమాచారం సేకరించారు. ఆదివారం శారదానగర్‌లోని తిక్కస్వామి ఆలయం వద్ద మారణాయుధాలతో మహీంద్ర రెనాల్ట్ కారులో వస్తున్న ఎనిమిది సభ్యులు గల ముఠాను అరెస్టు చేశారు. నిందితుల్లో శాంతినగర్‌కు చెందిన కుంచపు ఉపేంద్ర, చిత్తూరు జిల్లా మదనపల్లి మండలం కురువవంక గ్రామానికి చెందిన వినోద్‌కుమార్, నీరుగట్టివారిపల్లికి చెందిన వినోద్, బురకాయలతోట అనిల్, మదనపల్లికి చెందిన ఈరప్పగారి గణేష్(గని), వెంకటబోయన ఆనంద్‌కుమార్, గుర్రంకొండ మండలం సుంకరవాండ్లపల్లి జరిపిటి శ్రీనివాసులు, బి.కొత్తకోట మండలం కుమ్మరపల్లికి చెందిన గార్లదిన్నె రెడ్డప్పలను అరెస్టు చేసినట్లు డీఎస్పీ తెలిపారు. వీరి నుంచి ఆరు వేటకొడవళ్లు, మూడు నాటు బాంబులు, 15 డిటోనేటర్లు, కారు స్వాధీనం చేసుకున్నామన్నారు. వారం రోజుల్లో హత్య కేసును ఛేదించిన పట్టణ సీఐ హరినాథ్, ఎస్‌ఐ జయనాయక్, హెడ్‌కానిస్టేబుల్ డోనాసింగ్, మునేనాయక్, కానిస్టేబుళ్లు ప్రసాద్, షాకీర్, భాస్కర్‌నాయుడు, శ్రీరాములు, శ్రీనివాసులు, గోపాల్‌యాదవ్, నాగరాజు, నాగార్జున, హోంగార్డు నరసింహులును ఎస్పీ అభినందించినట్లు డీఎస్పీ తెలిపారు. నిందితులను కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు పంపుతున్నామన్నారు.

మారణాయుధాలు, కారు స్వాధీనం



అరెస్ట్ వివరాలు వెల్లడిస్తున్న ఇన్‌చార్జ్ డీఎస్పీ రామవర్మ

ఏపీ వైఎస్సార్ టీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి, ఎమ్మెల్సీ గోపాల్‌రెడ్డి తదితరులు

అనంతపురం న్యూసిటీ: స్థానిక ఉపాధ్యాయ భవన్‌లో ఏపీ వైఎస్సార్ టీఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి, ఎమ్మెల్సీ వెన్నపూస గోపాల్‌రెడ్డి ఆదివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో డీఈఓ కార్యాలయం ఏడీ దేవరాజు, ఏపీ వైఎస్సార్ టీఎఫ్ జిల్లా అధ్యక్షులు అశోక్‌కుమార్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణా రెడ్డి, నాయకులు రవీంద్రనాథ్, భాస్కర్ రెడ్డి, సురేష్‌కుమార్, వన్నారెడ్డి, సుధాకిరణ్, రమేష్, రాజశేఖర్ రెడ్డి, విశ్వనాథ్ రెడ్డి, మోక్షిత్ స్కూల్ కరస్పాండెంట్ సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతువాణి డైరీ ఆవిష్కరణ

అనంతపురం అగ్రికల్చర్: సీపీఎం అనుబంధ ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన 2018 రైతువాణి డైరీ, నూతన క్యాలెండర్‌ను వ్యవసాయశాఖ జేడీ పీవీ శ్రీరామమూర్తి ఆవిష్కరించారు. ఆదివారం స్థానిక వ్యవసాయశాఖ ఏడీ కార్యాలయంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు తరిమెల నాగరాజు, ప్రధాన కార్యదర్శి ఆర్.చంద్రశేఖర్‌రెడ్డిల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జేడీఏతో పాటు డివిజన్ ఏడీఏ మోహన్ విజయకుమార్ చేతుల మీదుగా విడుదల చేయించారు. సంఘం నాయకులు రామాంజనేయులు, పోతులయ్య, శివన్న, కృష్ణారెడ్డి, రామప్ప, ఆదినారాయణ, నరసిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Real Estate

ప్రగతి రియల్ ఎస్టేట్

■ ATP టౌన్‌కి 6 కి.మీ. లోపు అన్ని రకాల ఇండ్లు, స్థలాలు అపార్ట్‌మెంట్స్ అర్జెంట్‌గా అమ్మబడును / కొనబడును. మీ బడ్జెట్‌లో స్థలం చూపించి క్వాలిటీతో ఇల్లు / కాంప్లెక్స్‌లు నిర్మించి ఇవ్వబడును. బ్యాంక్‌లోన్ సౌకర్యం కల్పించబడును. 9491429708. [A-827]

బాడుగకు ఇవ్వబడును

■ ATP, కోవూరు నగర్, విద్యారణ్య స్కూల ప్రక్కన, తూర్పు ముఖము, మొదటి అంతస్తు, డబుల్ బెడ్ రూం (అటాచ్డ్ బాత్), పార్కింగ్ వసతి కలిగిన ఇల్లు, ఆఫీస్ / ఫ్యామిలీలకు ఇవ్వబడును. సంప్ర: 9573487517, 9849688706. [A-3875]

HOUSE FOR SALE

■ అపార్ట్‌మెంట్ ధరలకే ఇండిపెండెంట్ ఇండ్లు, తారు రోడ్లు, ఇరువైపులా చెట్లు, వీధిలైట్లు, డ్రైనేజి, నీటివసతితో కూడిన సదుపాయాలతో 100% వాస్తు, మోడ్రన్ ఎలివేషన్స్‌తో 50 ఇండ్ల గృహసముదాయము. ATP-కళ్యాణదుర్గం రోడ్‌లో కలదు. సంప్ర॥ 9063552577, 8978672705. [A-3880]

Education

M.R. కంప్యూటర్ ఇన్‌స్టిట్యూట్

■ MEPMA వారి ఆధ్వర్యంలో ఉచిత కంప్యూటర్ శిక్షణ మరియు ఉపాధి అవకాశం. కోర్సెస్ : DTP, M.S. Office, Tally, స్పోకెన్ ఇంగ్లీష్. సంప్ర॥ రాజు రోడ్, ATP. సెల్: 7093917808, 9885173015. [A-272]

ACE SPOKEN ENGLISH

■ మీ ఇంట్లో ఉంటూ ప్రతి రోజూ 1 గం॥ ఫోన్ ద్వారా ఇంగ్లీష్ నేర్చుకోవాలనుకుంటున్నారా? (5 am to 11 pm), మీ ఇంట్లోనే హోమ్‌ట్యూషన్ లేదా ఇన్‌స్టిట్యూట్‌లో ట్రైనింగ్ కొరకు 9440741997 (Since:2006) [A-276]

EDUCATION

■ 2 సం॥రాల B.Ed సీటు కేవలం రూ॥ 25,000 మాత్రమే D.Ed సీటు (TTC) కేవలం 35,000 మాత్రమే. సంప్ర: సెల్ : 9000071144, 9908804343, 9059143 961 [C-0885375]



Services

GOLD SERVICES

■ బంగారం బ్యాంకుల్లోగాని, ఏ ఇతర ప్రైవేట్ సంస్థలోగాని తాకట్టులోనివి విడిపించి మేమే కొనబడును. సెల్ : 7610509046. [A-271]

GOLD FINANCE

■ Gold Netic బంగారం బ్యాంకులో, తాకట్టు సంస్థలలో ఉన్నది విడిపించి కొత్తబంగారం ధరకు కొనబడును.మరియు గిఫ్ట్‌కూపన్ ద్వారా బహుమతులు గలవు. ✆ 96427 96420, 96427 96421 [O-617542]

■ బ్యాంకుల/ప్రైవేట్ సంస్థల నుండి అన్ని రకాల లోన్స్ మరియు గోల్డ్ లోన్స్ 2 రోజుల్లో ఇప్పించబడును. సం॥ 7060175010, 7060156940 [C-885023]

■ బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి. ✆ 93460 30358 [B-6124]

BUSINESS OFFER

■ ప్రముఖ GPS (వెహికల్ ట్రాకింగ్ సిస్టమ్) బిజినెస్ / సేల్స్ కొరకు డిస్ట్రిబ్యూటర్స్ & సేల్స్ ఆఫీసర్స్ మండలాలవారీగా కావలెను. సంప్ర॥ సెల్: 9299993515, 8008895677. [A-269]

AYURVEDIC

■ సిగరెట్టు, మందు త్రాగడం మానిపించటానికి, ఆయుర్వేద మందులు లభించును. సంప్ర॥ అమూల్య కేరళ ఆయుర్వేదం, అరవిందనగర్, అనంతపురం. సెల్ : 9440785957. [A-3870]

BEAUTY CARE

■ సున్నిపిండి సోప్, హెయిర్ రిమూవర్ ఆయిల్, ఫరెవర్,క్లాసిక్ బ్యూటీక్రీం,వాటర్ హైర్ ఆయిల్స్,స్త్రీల చెస్ట్ ఫిట్ ఆయిల్స్(450/-), ఆర్థిక స్తోమత కల్గిన ఏరియా డీలర్: 9866966117. [T-0890598]

Wanted

WANTED

■ బ్యూటిషియన్ మరియు మెడికల్ స్టోర్‌లో పని చేయుటకు మహిళ అభ్యర్థులు కావలెను. సంప్ర॥ అమూల్య కేరళ ఆయుర్వేదం, అరవిందనగర్, అనంతపురం. సెల్ : 9440785957. [A-3871]

■ అనంతపురం నందు పని చేయుటకు సెక్యూరిటి సూపర్‌వైజర్ కావలెను. ఎత్తు: 5.6', Q: 10th P/F. వయస్సు : 40-45, నగర వాసులకు మాత్రమే. సంప్ర: సెల్ : 8341006131, 9440087632. [A-821]

■ కర్నూలు జిల్లా, డోన్ KVS హాస్పిటల్ నందు పనిచేయుటకు డ్యూటీ డాక్టర్స్ MBBS (Male-2, Female-2) కావలెను. సంప్రః డాక్టర్ శ్రీధర్. 95331 19937 [L-603984]

■ ఆర్యవైశ్య నిరుద్యోగులకు ఉపాధి కల్పన. విద్యార్థులకు వ్యాపారం చేసుకునే వారికి పెట్టుబడి అవకాశం కల్పించబడును. శ్రీఆర్య వైశ్య సేవా సంఘ్ గుంటూరు.email:thegandhimargh@gmail.com 9491942897 [G-676379]

■ జిల్లాలోని Ltd కంపెనీలకు సూ॥వైజర్స్, హెల్పర్స్, ప్యాకర్స్ అర్జంటుగా కావలెను. ఆకర్షణీయమైన జీతం, రూం+భోజనం ఫ్రీ Ph: 96406 56625, 96407 05668 [G-549]

■ సిద్ధప్ప జ్యువెలరి, పాతవూరు షాపు నందు పని చేయుటకు సేల్స్ గర్ల్స్ కావలెను. జీతం: 6 వేలు. వర్క్ టైమ్ : 10 am - 2 pm & 3-30 - 8-30 pm. ATP. Cont : 9440011394, 7569281888 [A-826]

■ Wanted Lady Office Staff with M. S. office & internet knowledge, english & hindi language are invited to attend personal interview with prior appointment. Contact : MUDAR, 9393710640 [A-3881]

■ తాడిపత్రి, గుత్తి, పెద్దపప్పూరు, పెద్దవడుగూరు, యాడికి చుట్టుప్రక్కల అన్ని గ్రామాల వారీగా రియల్ ఎస్టేట్‌లో మార్కెటింగ్ చేయుటకు స్త్రీ/పురుషులు కావలెను. కమీషన్ + ఇన్సెంటీవ్స్ + భోజన సదుపాయం కల్పించబడును. రిటైర్డ్ ఉద్యోగులు, పోస్టల్ / LIC ఏజెంట్స్ & నిరుద్యోగులకు సువర్ణావకాశం. సంప్ర॥ 7013623545, 9347325599. [A-3884]

■ స్పాట్ జాయినింగ్ ! మీ జిల్లాలోని ప్రముఖ LTD కం.లో సూ॥వైజర్స్, టీమ్‌లీడర్స్, హెల్పర్స్ కావలెను.జీ:12,500/- -18,500/-+OT, రూం+మీల్స్‌ఫ్రీ. Qly:8th+ఆపైన. సంప్ర :J.K. ఎంటర్‌ప్రైజెస్, ప్లాట్ 142/బి, మైత్రినగర్, మియాపూర్.8374639850, 9533412563. [H-695916]

ప్రకటన గోరంత ! స్పందన కొండంత !!
4 లైన్లు రూ॥ 170/- అదనపు లైను రూ॥ 50/-
ప్రతి 3 ప్రకటనలకు 1 ప్రకటన ఉచితం
ప్రాంతీయ కార్యాలయం : సాక్షి తెలుగు దినపత్రిక, పంజాబ్ నేషనల్ బ్యాంక్ పైన, రాజు రోడ్డు, అనంతపురము.
✓ అద్దెకు ✓ రియల్ ఎస్టేట్ ✓ ఆటోమొబైల్ ✓ సర్వీసెస్ ✓ అమ్మకం ✓ ఫర్నీచర్స్ ✓ కంప్యూటర్స్ ✓ కావలెను
ANANTHAPURAMU : 9010567770, 9492288307, 9010588846, DHARMAVARAM : 9912220726, 9912220727
HINDUPUR : 9912220723, 9705346587, GUNTAKAL : 9010223701, TADIPATRI : 9912220722
MADAKASIRA : 9010200238, KADIRI : 9010593486, RAYADURG : 9010470185

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

(Dwaraka) https://t.me/telugudailynews

సజావుగా అర్జీల సమర్పణ


భోజనం వడ్డిస్తున్న జేడీఏ శ్రీరామమూర్తి

అనంతపురం అగ్రికల్చర్: రుణమాఫీ అర్జీలు ఇవ్వడానికి స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డు ప్రాంగణానికి శనివారం వేలాది మంది రైతులు పోటెత్తిన నేపథ్యంలో రెండో రోజు ఆదివారం అధికారులు మండలాల సంఖ్య తగ్గించడమే కాకుండా పోలీసు బందోబస్తు పెంచి ఏర్పాట్లు కట్టుదిట్టడం చేయడంతో ఫిర్యాదుల సమర్పణ సాఫీగా జరిగింది. జేడీఏ పీవీ శ్రీరామమూర్తి, డీడీఏ శ్రీనివాసరావు, ఏడీఏలు మల్లికార్జున, ఆర్.శ్రీనివాసులు, విశ్వనాథ్, కృష్ణకుమార్, ఏవోలు వాసుప్రకాష్, వెంకట్, శ్రీనాథ్‌రెడ్డి తదితరులు మధ్యాహ్నం రైతులకు భోజనం వడ్డించారు. తర్వాత వారూ అక్కడే భోంచేశారు.

రుద్రంపేట ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, YSRCP నాయకులకు, కార్యకర్తలకు, అధికారులకు, యావత్ ప్రజానీకానికి నూతన సంవత్సర శుభాకాంక్షలు
M.S.S. సాదిక్ వలి, YSRCP మైనార్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి, చంద్రబాబునగర్, రుద్రంపేట, ATP. సెల్: 9247412202
యస్. మహబూబ్ బీ, YSRCP నాయకురాలు, చంద్రబాబునగర్, రుద్రంపేట, ATP
రుద్రంపేట వృద్ధుల పాలిట వరదాయిని

నూతన సంవత్సర శుభాకాంక్షలు
శ్రీ లక్ష్మీవెంకటేశ్వర చెస్ట్ & అలర్జీ క్లినిక్
డా॥ R. సుధీంద్ర, M.D. (TB & RD)
Chest Physician & Allergy Specialist
అలర్జీ, ఆస్తమా, T.B., Smoking మొదలగు వివిధ రకాల ఊపిరితిత్తుల వ్యాధుల నిపుణులు
COMPUTERISED PULMONARY FUNCTION TESTING FACILITY AVAILABLE
అడ్రస్: 13-2-542, రైల్వే స్టేషన్ దగ్గర, రామచంద్రనగర్, అనంతపురం.
Clinic Ph: 08554-238711, 9247057626

నూతన సంవత్సర శుభాకాంక్షలు
అనంతలో మొట్టమొదటి అత్యాధునిక వైద్య సదుపాయములు
★ Painless Labour (నొప్పి లేకుండా కాన్పు)
★ Laproscopic Harmonic Scalpel (కుట్లు లేకుండా హార్మోనిక్‌లో ల్యాప్రోస్కోపిక్ ద్వారా శస్త్ర చికిత్స
ఆరోగ్యశ్రీ ESI, EHS ల సదుపాయం కలదు
మైత్రి హాస్పిటల్
కమలానగర్, అనంతపురము.
ఫోన్: 08554-274630, 240011
డా॥ బి. బాలాకుమారి M.D., స్త్రీ & ప్రసూతి వైద్య నిపుణులు

Happy New Year 2018
The Indian Hume Pipes Co. Ltd.
Engineering Pipelines for Eight Decades

మా మిత్రులకు, కస్టమర్లకు, శ్రేయోభిలాషులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు.
శ్రీ మారుతీ సప్లయర్స్ & ఈవెంట్స్
మా వద్ద షామియానాలు, కుర్చీలు, కార్పెట్స్, టార్పాలిన్స్ మరియు టీపాయ్‌లకు, సంబంధించిన గాజు పింగాణి సామానులు లభించును.
డి.నెం. 13/92-ఎ, రైల్వే ఫీడర్ రోడ్డు, అనంతపురము.
Ph: 08554-241369, 9440896377, 9440807459, 9963397000
ప్రొప్రైటర్ పి. రామాంజినేయులు

నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు
2018 Happy New Year
జిల్లా ప్రజలకు, అధికారులకు, రైతులకు, శ్రేయోభిలాషులకు, ప్రజా ప్రతినిధులకు, మిత్రులకు హృదయపూర్వక శుభాకాంక్షలు
అనంతపురం జిల్లా ప్రజలు

నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు
శ్రీ జి. వీరపాండియన్ గారు జిల్లా కలెక్టర్, అనంతపురము.
శ్రీమతి రమామణి గారు జాయింట్ కలెక్టర్, అనంతపురము.
శ్రీ హీరానాయక్ గారు మత్స్య శాఖ డి.డి. అనంతపురము.
శ్రీ కె. శాంతి గారు మత్స్య శాఖ ఎ.డి. అనంతపురము.
జిల్లా ప్రజలకు, అధికారులకు, రైతులకు, శ్రేయోభిలాషులకు, ప్రజా ప్రతినిధులకు, మిత్రులకు హృదయపూర్వక శుభాకాంక్షలు
ఫిలిప్ ఎఫ్.డి.ఓ. | బతకన్న ఎఫ్‌డిఓ | L.N. నరేంద్రబాబు అసిస్టెంట్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫిషనరీ, హిందూపురం. | B. రామాంజినేయులు అసిస్టెంట్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫిషనరీ, ధర్మవరం
మత్స్య శాఖ, అనంతపురము.

అనంత పట్టణ ప్రజలకు నూతన సంవత్సరం మరియు సంక్రాంతి శుభాకాంక్షలు
శ్రీసాయి అప్పా మోటార్ డ్రైవింగ్ స్కూల్
12-5-406, హౌసింగ్ బోర్డు, 80 అడుగుల రోడ్డు, అనంతపురము.
Cell: 9705632904, 8341496692
మా డ్రైవింగ్ స్కూల్ నందు మంచి అనుభవము కలిగిన ఇన్‌స్ట్రక్టర్‌చే డ్రైవింగ్ నేర్పబడును.
మా వద్ద డ్రైవింగ్ నేర్చుకున్నవారికి కరాటే నందు ఉచిత శిక్షణ ఇవ్వబడును.
మహిళలకు ఇంటివద్ద నుండి పికప్ చేసుకొనబడును.
వర్ధిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి ప్రొప్రైటర్

మా కస్టమర్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, జిల్లా ప్రజలకు నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు
MyKonns interior
+ Architects
+ Interior Designers
+ Project Management Consultants
+ Turnkey Contractors
MyKonns interior
13-425, 2nd Floor, Jaffer Hussain Complex, Opp. Khazana Jewellers, RTC Bus-Stand Road, Anantapuramu. Ph: 08554-235899, Cell: 08978458749
mykonnsinterior@outlook.com

నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు - 2018
బచ్‌పన్ స్కూల్ యాజమాన్యం వారి ఆధ్వర్యంలో శ్రీ సాయి అకాడమిక్ హైట్స్ 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు నూతన సంవత్సరం సందర్భంగా ప్రారంభిస్తున్నామని తెలియజేయుటకు సంతోషిస్తున్నాం.
Admissions Open
Transport Available
మా పాఠశాల అధ్యాపకులకు, విద్యార్థిని, విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు.
ఈ నూతన సంవత్సరం ఉషోదయ కాంతులు అందరి జీవితాలలో వెలుగులు నింపాలని మనసారా కోరుకుంటూ...
BACHPAN a play school
PLAY GROUP | NURSERY
LKG | UKG | DAY CARE
టి. అనిల్‌కుమార్ B.Sc., B.Ed. డైరెక్టర్, సెల్: 9440982287
టి. రాజేంద్రప్రసాద్ M.Sc., డైరెక్టర్, సెల్: 9959715140
D.No. 6-3-143, Ram Nagar, ANANTAPUR
www.bachpananantapur.com
9866737348, 9866743745, Office No. 08554-237777
Corp. Off: 9988/B-1, S.K. Towers, Sarai Rohilla, New Rohtak Road, New Delhi.

నూతన సంవత్సర శుభాకాంక్షలు
అనంతపురం పట్టణ ప్రజలకు, డాక్టర్లకు, బంధుమిత్ర శ్రేయోభిలాషులకు అందరికీ నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు.
మా హాస్పిటల్ నందు అందుబాటులో వున్న వైద్య సేవలు:
షుగర్, బి.పి.గుండె, ఊపిరితిత్తులు, పక్షవాతము, గ్యాస్ట్రబుల్, నరములు, మూత్రపిండాలు, కాలేయము, అరికాళ్ళ మంటలు, తిమ్మర్లు, విషజ్వరములు, ఎముకలు, గైనకాలజీ, జనరల్, మొలలు, హెర్నియా సర్జరీలు మరియు అన్ని రకముల సర్జరీలు చేయబడును.
డా॥ ఎన్.ఆనందకుమార్, M.B.B.S., M.D., (Gen Medicine), కన్సల్టెంట్: (జనరల్ ఫిజీషియన్) డయాబెటాలజిస్ట్, కార్డియాలజిస్ట్
శ్రీ గాయత్రి హాస్పిటల్
Sri Gayatri Hospital
డోర్ నెం. 12/2/883, SBI దగ్గర, సాయినగర్, 2వ క్రాస్, అనంతపురము.
Ph: 08554-249555, Cell: 9642211796

శ్రీ సాయిదత్త MACC సొసైటీ లిమిటెడ్ (రి.నెం: AMC/ATP/DCO/2001/202)
2వ అంతస్తు, రఘువీర టవర్స్, సుభాష్ రోడ్, అనంతపురము. ఫోన్: 08554-224939
Timings: 10-00 A.M to 2-00 P.M. 4-00 P.M. to 7-00 P.M.
అనంతపురం జిల్లా ప్రజలకు నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు
ప్రతినెల వడ్డీ ఇచ్చు సౌకర్యము కలదు
ఫిక్సెడ్ డిపాజిట్లపై వడ్డీ రేట్లు WEF 1-1-2018 నుండి

వివరములు	ఇతరులకు	సీనియర్ సిటిజన్స్	వివరములు	ఇతరులకు	సీనియర్ సిటిజన్స్
31 రోజుల నుండి 90 రోజుల వరకు	7%	7.5%	1 సం॥ము పైన 2 సం॥ముల వరకు	8.5%	9%
91 రోజుల నుండి 180 రోజుల వరకు	7.5%	8%	2 సం॥ము పైన 3 సం॥ముల వరకు	9%	9.5%
181 రోజుల నుండి 1 సం॥ము వరకు	8%	8.5%	3 సం॥ము పైన (39 నెలలు)	9.5%	10%
★ బంగారు ఆభరణములపై 12% వడ్డీకి 1 గ్రాముకు రూ. 1700/- ఇవ్వబడును.			సేవింగ్స్ బ్యాంక్	6.5%	6.5%

P.L.N. Reddy, B.A., B.L. ఛైర్మన్

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక చేరడంలో ఏమైనా ఇబ్బందులున్నా మరియు సాక్షి దినపత్రికకు బదులుగా ఇతర దినపత్రికలు ఏమైనా వస్తున్న యెడల ప్రక్కన ఫోన్ నంబర్లకు ఉ॥ 7 గం॥ నుండి రా॥ 8 గం॥లలోపు తెలుపగలరు.
వి. రవీంద్ర (ACO) - 7013375613
వై.ఎస్. ఎర్రిస్వామి (ACO) - 9491720077
డి. సూర్యప్రకాష్‌రెడ్డి (SR) - 9493118739
టోల్‌ఫ్రీ నెం.: 1800 270 1083

(Dwaraka) https://t.me/telugudailynews

(Dwaraka) https://t.me/telugudailynews

గోరంతలను కొండంతలుగా చెప్పడమే 'అతిశయోక్తి'



గంగనపల్లె వెంకటరమణ
స్కూల్ అసిస్టెంట్ (తెలుగు),
జెడ్పీహెచ్ఎస్, పి.వి.జి. పల్లె,
పుల్లంపేట, వైఎస్ఆర్ కడప జిల్లా

అమరావతి

సామర్థ్యం: 3. భాషాంశాలు (పదజాలం)

◆ **కింది పదాలకు అర్థాలు రాసి, వాటిని సొంత వాక్యాల్లో ప్రయోగించండి.**

1. దగ్గర = చేరువలో, సమీపంలో
రాజంపేట పట్టణానికి దగ్గరలో అన్నమాచార్యుల జన్మస్థలం తాళ్లపాక గ్రామం ఉంది.
2. జగజ్జేగీయమానం = ప్రపంచంచే కీర్తింపబడటం
చరిత్రలో అలెగ్జాండర్ జగజ్జేగీయమానంగా వెలుగొందాడు.
3. వైభవోపేతం = వైభవంతో కూడి ఉండటం
జనక మహారాజు తన కుమార్తె సీత వివాహాన్ని వైభవోపేతంగా జరిపించాడు.
4. పునీతం = పవిత్రం
తథాగతుని పాదస్పర్శతో అమరారామం పునీతమైందని బౌద్ధుల విశ్వాసం.
5. ముగ్ధులు = ఆనంద పరవశులు
హరిక అద్భుత నృత్య ప్రదర్శనను చూసిన ప్రేక్షకులు ముగ్ధులయ్యారు.

◆ **కింది పదాలకు పర్యాయ పదాలు రాసి, వాటితో సొంత వాక్యాలు రాయండి.**

1. కీర్తి = యశస్సు, ఖ్యాతి
మన ఆంధ్రప్రదేశ్ కీర్తి పతాకం వినువీధుల్లో రెపరెపలాడాలి.
ఎంతోమంది ఖ్యాతి గడించినవారు ఆంధ్రప్రదేశ్ యశస్సును పెంచారు.
2. కానుక = చందా, కానిక
నేను వినాయక చవితి ఉత్సవాలకు చందా ఇచ్చాను. అలా కానిక ఇవ్వడం నాకెంతో సంతోషాన్నిచ్చింది.
3. గ్రంథం = పుస్తకం, పొత్తం
పుస్తకాలను పువ్వుల్లాగ చూసుకోవాలి. పొత్తములను మురికి చేయరాదు.
4. రాజు = ప్రభువు, నరపతి
విజయనగర ప్రభువు శ్రీకృష్ణదేవరాయలు. ఆ నరపతి కొలువులో అష్టదిగ్గజ కవులు ఉండేవారు.
5. పురం = నగరం, పట్టణం
మేము కడప నగరంలో నివసిస్తున్నాం. మా పట్టణమంటే మాకెంతో ఇష్టం.
6. సందేహం = అనుమానం, సందిగ్ధం
విద్యార్థులకు చదివేటప్పుడు అనుమానాలు వస్తాయి. ఆ సందిగ్ధాలను ఉపాధ్యాయుల ద్వారా నివృత్తి చేసుకోవాలి.

వ్యాకరణాంశాలు

◆ **కింది పదాలను విడదీసి, సంధి పేరు రాయండి.**

1. భయపడు = భయము + పడు –పడ్వాదుల సంధి
2. సందేహపడు = సందేహము + పడు –పడ్వాదుల సంధి
3. ఆనందపడు = ఆనందము + పడు –పడ్వాదుల సంధి
4. సన్నుతి = సత్ + నుతి –అనునాసిక సంధి
5. భంగపడు = భంగము + పడు –పడ్వాదుల సంధి

◆ **కింది ప్రత్యక్ష వాక్యాలను పరోక్ష కథనంలోకి మార్చి రాయండి.**

1. 'నేను నేటి సినిమాలను చూడలేకపోతున్నాను' అని అమ్మతో అన్నాను.
జ. తాను నేటి సినిమాలను చూడలేకపోతున్నానని అమ్మతో అన్నాడు.
2. 'నీకివ్వాల్సింది ఏమీలేదు' అని నాతో అతడన్నాడు.
జ. నాకివ్వాల్సింది ఏమీ లేదని నాతో అతడన్నాడు.

◆ **కింది వాక్యాలను ప్రత్యక్ష కథనంలోకి మార్చి రాయండి.**

1. సుందరకాండ చదవాలని తనకు ఉపాధ్యాయుడు చెప్పాడు.
జ. 'సుందరకాండ చదువు' అని నాకు ఉపాధ్యాయుడు చెప్పాడు.
2. వాళ్ళమ్మ చెప్పింది భానుప్రకాశ్ ఊరికెళ్లాడని.
జ. 'భానుప్రకాశ్ ఊరికెళ్లాడు' అని వాళ్లమ్మ చెప్పింది.
3. ప్రజ్ఞ పద్యాలు బాగా పాడిందని అందరూ అనుకుంటున్నారు.
జ. 'ప్రజ్ఞ పద్యాలు బాగా పాడింది' అని అందరను కుంటున్నారు.

◆ **కింది వాక్యాలలోని అలంకారాలను గుర్తించండి. లక్షణాలను రాయండి.**

1. వాడు తాటిచెట్టంత పొడవు ఉన్నాడు.
2. దేవాలయ గోపురాలు ఆకాశానికంటుతున్నాయి.
3. రంగయ్య పొలంలో బంగారం పండింది.

జ: పై మూడు వాక్యాల్లో అతిశయోక్తి అలంకారం ఉంది.
లక్షణం: విషయాన్ని ఉన్నదాని కంటె ఎక్కువచేసి చెప్పడాన్ని అతిశయోక్తి అంటారు. లేదా గోరంతలను కొండంతలుగా చేసి చెప్పడాన్ని అతిశయోక్తి అలంకారం అంటారు.

◆ **కింది పద్యంలోని అలంకారాన్ని గుర్తించండి. లక్షణ సమన్వయం చేయండి.**

కందం: చుక్కలు తలపూవులుగా
అక్కజముగ మేను పెంచి యంబర వీధిన్
వెక్కసమై చూపట్టిన
అక్కోమలి ముదము నొందె ఆత్మస్థితిలోన్

జ. పద్యంలో అతిశయోక్తి అలంకారం ఉంది.
లక్షణం: గోరంతలను కొండంతలుగా చేసి చెప్పడాన్ని అతిశయోక్తి అలంకారం అంటారు.
సమన్వయం: హనుమంతుడు తన శరీరాన్ని పెంచాడు. అప్పుడు ఆకాశంలోని నక్షత్రాలు హనుమంతుని తలలో పూవులుగా కనబడ్డాయని చెప్పడం జరిగింది. ఎంత ఎత్తుకెదిగినా ఆకాశంలోని నక్షత్రాలు తల పూవులుగా ఉండడం అనేది జరగదు. కాబట్టి ఇది అతిశయోక్తి అలంకారం అవుతుంది.

మాతృభావన

ప్రకృతి పదాలు – వికృతి పదాలు

1. రాజ్ఞి – రాణి	2. ఆజ్ఞ – ఆన
3. ఛాయ – చాయ	4. రత్నము – రతనము
5. భక్తి – బత్తి	6. గౌరవము – గారవము
7. బ్రహ్మ – బమ్మ / బొమ్మ	8. పుణ్యము – పున్నెము
9. జ్యోతి – జోతి	10. రాశి – రాసి
11. గృహము – గీము	12. దోషము – దోసము
13. అంబ– అమ్మ	14. భాగ్యము – బాగెము

వ్యుత్పత్త్యర్థాలు

వ్యుత్పత్తి పదం	వ్యుత్పత్తి	అర్థం
1. శివుడు	సాధువుల హృదయంలో శయనించి ఉండేవాడు, మంగళప్రదుడు	ఈశ్వరుడు
2. పతివ్రత	పతిని సేవించడమే వ్రతంగా కలిగినది	సాధ్వి
3. పురంధ్రి	గృహమును ధరించునది	ఇల్లాలు
4. అంగన	శ్రేష్ఠమైన అవయవాలు కలది	స్త్రీ

నానార్థాలు

1. వాసము = ఇల్లు, వస్త్రం
2. సూత్రము = దారం, వ్యాకరణ సూత్రం, నియమం
3. చరణము = పాదం, పద్యపాదం, వేదభాగం, కిరణం
4. హరి = కోతి, ఇంద్రుడు, విష్ణువు
5. రత్నము = మణి, శ్రేష్ఠము, సూదంటు రాయి

◆ **కింది పద్య పాదాల్లోని అలంకారాన్ని గుర్తించండి. దాని లక్షణం రాయండి.**



'అనుచున్ జేవుఱు మీఱు కన్నుఁగవతో, నాస్పందతోష్ఠంబుతో ఘన హుంకారముతో నటద్భ్రుకుటితో గర్జిల్లు నా భోన్సలేశున్ జూడన్ ...'
అలంకారం: స్వభావోక్తి
లక్షణం: జాతి, గుణ, క్రియాదులను ఉన్నవి ఉన్నట్లుగా వర్ణిస్తే దాన్ని స్వభావోక్తి అలంకారం అంటారు.

◆ **కింది పద్య పదాలకు గురు, లఘువులను గుర్తించి, గణ విభజన చేసి, అవి ఏ పద్యాలకు సంబంధించినవో రాయండి.**

1.

మ	స	జ	స	త	త	గ
U U U	I I U	I U I	I I U	U U I	U U I	U

ఆయేమీ యొకరా ణివాస మునుబు ణ్యావాస మున్దెచ్చి నా
పద్యం: శార్దూలాం
గణాలు: మ, స, జ, స, త, త, గ
యతి మైత్రి: 1-13 అక్షరాలు

2.

స	భ	ర	న	మ	య	వ
I I U	U I I	U I U	I I I	U U U	I U U	I U

అనల జ్యోతుల నీపతి వ్రతలఁ బాపాచా రులైడా యుభూ
పద్యం: మత్తేభం
గణాలు: స, భ, ర, న, మ, య, వ
యతి మైత్రి: 1-14 అక్షరాలు

◆ **కింది పదాలను విడదీసి, సంధి పేర్లు రాయండి.**

1. పుణ్యావాసము = పుణ్య + ఆవాసము – సవర్ణదీర్ఘ సంధి
2. మదోన్మాదము = మద + ఉన్మాదము – గుణ సంధి
3. స్నిగ్ధాంబుధ = స్నిగ్ధ + అంబుధ – సవర్ణదీర్ఘ సంధి
4. సరభసోత్సాహం = సరభస + ఉత్సాహం – గుణసంధి
5. గుణౌద్ధత్యం = గుణ + ఔద్ధత్యం – వృద్ధి సంధి
6. రసైక స్థితి = రస + ఏకస్థితి – వృద్ధి సంధి
7. బంధమూడ్చి = బంధము + ఊడ్చి – ఉత్వ సంధి
8. అవ్వారల = ఆ + వారల – త్రిక సంధి
9. భక్తురాలు = భక్త + ఆలు – రుగాగమ సంధి
10. బాలెంతరాలు = బాలెంత + ఆలు – రుగాగమ సంధి
11. గుణవంతురాలు = గుణవంత + ఆలు – రుగాగమ సంధి
12. దేశాల = దేశము + ల – లులనల సంధి
13. పుస్తకాలు = పుస్తకము + లు – లులనల సంధి
14. సమయాన = సమయము + న – లులనల సంధి
15. వాఙ్మయం = వాక్ + మయం – అనునాసిక సంధి
16. రాణ్మహేంద్రవరం = రాట్ + మహేంద్రవరం –అనునాసిక సంధి
17. జగన్నాథుడు = జగత్ + నాథుడు – అనునాసిక సంధి
18. తన్మయము = తత్+ మయము – అనునాసిక సంధి
19. రాణ్మణి = రాట్ + మణి – అనునాసిక సంధి
20. మరున్నందనుడు = మరుత్ + నందనుడు – అనునాసిక సంధి

జానపదుని జాబు

◆ **కింది పదాలను విడదీసి, సంధి పేరు రాయండి.**

1. ఆహాహా = ఆహా + ఆహా – ఆమ్రేడిత సంధి
2. ఏమేమి = ఏమి + ఏమి – ఆమ్రేడిత సంధి
3. అక్కడక్కడ = అక్కడ + అక్కడ – ఆమ్రేడిత సంధి
4. పట్టపగలు = పగలు + పగలు – ఆమ్రేడిత సంధి
5. పూరెమ్మ = పూవు + రెమ్మ – ప్రాతాది సంధి
6. పూఁదోట = పూవు + తోట – ప్రాతాది సంధి
పూ + తోట – సరళాదేశ సంధి
7. మీఁగడ = మీదు + కడ – ప్రాతాది సంధి
మీ + కడ – సరళాదేశ సంధి
8. కెందామరలు = కెంపు + తామరలు – ప్రాతాది సంధి
కెం + తామరలు – సరళాదేశ సంధి
9. ప్రాయిల్లు = ప్రాత + ఇల్లు – ప్రాతాది సంధి
ప్రా + ఇల్లు – యడాగమ సంధి

◆ **కింది సామాన్య వాక్యాలను సంశ్లిష్ట వాక్యాలుగా మార్చి రాయండి.**

1. మహేశ్ పాఠం చదివాడు. మహేశ్ పాఠం అర్థం చేసుకున్నాడు.
జ. మహేశ్ పాఠం చదివి, అర్థం చేసుకున్నాడు.
2. వైద్యుడు ప్రథమ చికిత్స చేస్తాడు. వైద్యుడు మందులు ఇస్తాడు.
జ. వైద్యుడు ప్రథమ చికిత్స చేశాక మందులు ఇస్తాడు.
3. మనస్విని టీవీ చూస్తుంది. మనస్విని నృత్యం చేస్తుంది.
జ. మనస్విని టీవీ చూస్తూ నృత్యం చేస్తుంది.

◆. **కింది సామాన్య వాక్యాలను సంయుక్త వాక్యాలుగా మార్చి రాయండి.**

1. రామకృష్ణారెడ్డి గురువు. వెంకటరమణ శిష్యుడు.
జ. రామ కృష్ణారెడ్డి వెంకటరమణలు గురుశిష్యులు.
2. చందన సంగీతం నేర్చుకుంటుంది. చందన నృత్యం నేర్చుకుంటుంది.
జ. చందన సంగీతం, నృత్యం నేర్చుకుంటుంది.
3. హారికకు పాడటమంటే ఆసక్తి. హారికకు వినడమంటే విరక్తి.
జ. హారికకు పాడటమంటే ఆసక్తి, కానీ వినడమంటే విరక్తి.
4. రాజు బడికి వచ్చాడు. నాయుడు బడికి వచ్చాడు. ప్రసాద్ బడికి వచ్చాడు.
జ. రాజు, నాయుడు, ప్రసాద్‌లు బడికి వచ్చారు.
5. ఆయన కవి. ఆయన గాయకుడు. ఆయన విద్యావేత్త.
జ. ఆయన కవి, గాయకుడు, విద్యావేత్త.

MEDICAL అంటే శ్రీగాయత్రి!

మెడికల్ ర్యాంకర్ ఆరుషిని అభినందిస్తున్న శ్రీగాయత్రి విద్యాసంస్థల అధినేత శ్రీ పివిఆర్‌కె మూర్తిగారు.
NEET All India 5th Rank
AIIMS All India 10th Rank
JIPMER All India 2nd Rank
SRIGAYATRI ACADEMY
www.srigayatri.com Cell: 9581991018/1019
షార్ట్‌టర్మ్ క్లాసులు ప్రారంభం: 19-3-2018

సార్క్ దేశాల విపత్తు నిర్వహణ కేంద్రం ఎక్కడ ఉంది?



బొమ్మనబోయిన శ్రీనివాస్
సీనియర్ ఫ్యాకల్టీ

డీఎస్సీ సోషల్ స్టడీస్ ప్రత్యేకం

ప్రకృతి వైపరీత్యాలు

మాదిరి ప్రశ్నలు

1. భారతదేశంలో తరచుగా తుఫానులకు గురయ్యే ప్రాంతాలు ఏవి?
   ఎ) తూర్పు, ఈశాన్య ప్రాంతాలు
   బి) తూర్పు, ఆగ్నేయ ప్రాంతాలు
   సి) పశ్చిమ, నైరుతి ప్రాంతాలు
   డి) పశ్చిమ, వాయవ్య ప్రాంతాలు
2. వరదలు ఎక్కువగా సంభవించే మైదాన ప్రాంతాలు ఏవి?
   ఎ) గంగా సింధూ మైదానం
   బి) దక్కన్ పీఠభూమి మైదాన ప్రాంతం
   సి) కృష్ణా- గోదావరి డెల్టా మైదానం
   డి) గంగా-బ్రహ్మపుత్ర మైదానం
3. దక్షిణ భారతదేశంలో తీవ్ర కరువుకు గురయ్యే ప్రాంతం ఏది?
   ఎ) రాయలసీమ (ఆంధ్రప్రదేశ్)
   బి) కొంగునాడు (తమిళనాడు)
   సి) దక్షిణ తెలంగాణ
   డి) వయనాడు (కేరళ)
4. కింది వాటిలో వేగంగా వచ్చే విపత్తులు కానివి ఏవి?
   ఎ) అగ్నిపర్వతాలు పగిలిపోవడం
   బి) కొండ చరియలు విరిగిపడటం
   సి) వరదలు రావడం
   డి) కరువుకాటకాలు సంభవించడం
5. కింది వాటిలో విపత్తుల నిర్వహణ చర్యలకు కు సంబంధించనిది ఏది?
   ఎ) విపత్తులు రాకుండా ఆపడం
   బి) విపత్తుల ప్రభావాన్ని తగ్గించడం
   సి) విపత్తులను ఎదుర్కొనే సంసిద్ధతను ఏర్పరచడం
   డి) పైవేవీ కావు
6. 'సునామీ' అనే పదంలో 'సు' అంటే జపాన్ భాషలో అర్థమేమిటి?
   ఎ) అల బి) ప్రమాదం
   సి) సముద్రం డి) రేవు
7. సునామీకి సంబంధించి కింది వాటిలో సరైంది ఏది?
   ఎ) సునామీ అలలు తీరాన్ని చేరుతున్నప్పుడు వాటి వేగం, తరంగ దైర్ఘ్యం తగ్గుతుంది
   బి) సముద్రంలో భూపలకల కదలికల వల్ల, అగ్నిపర్వతాల విస్ఫోటనం వల్ల, కొండచరియలు విరిగిపడటం వల్ల సునామీ వస్తుంది
   సి) రోజులో ఏ సమయంలోనైనా సునామీ సంభవించవచ్చు
   డి) పైవన్నీ సరైనవే
8. తక్కువ వర్షపాతం కురవడం అంటే?
   ఎ) సగటు వర్షపాతం కంటే తక్కువగా వర్షం పడటం
   బి) సగటు వర్షపాతం కంటే 20-59 శాతం తక్కువగా వర్షం పడటం
   సి) సగటు వర్షపాతం కంటే 19 శాతం ఎక్కువ నుంచి 19 శాతం తక్కువ వరకు వర్షపాతం ఉండడం
   డి) సగటు వర్షపాతంలో 60 శాతం కంటే తక్కువగా వర్షం పడటం
9. కరువు ప్రభావం వల్ల ఏర్పడే తీవ్ర పరిణామాల్లో కింది వాటిలో లేనిది ఏది?
   ఎ) భూగర్భ నీటిమట్టం పడిపోతుంది
   బి) ప్రజల వలసలు పెరుగుతాయి
   సి) వ్యవసాయ అనుబంధ రంగాల్లోని ప్రజల కొనుగోలు శక్తి పడిపోతుంది
   డి) పైవేవీ కావు
10. IWMPను విస్తరించండి.
    ఎ) Integrated Watershed Management Programme
    బి) Internal Water Management Programme
    సి) Integrated Water Maintenance Project
    డి) Internal Watershed Management Project
11. 'టెర్రరిజం' (ఉగ్రవాదం) అనే ఆంగ్ల పదం **'Terrorisme'** అనే ఏ భాషాపదం నుంచి ఉద్భవించింది?
    ఎ) గ్రీక్ బి) ఫ్రెంచ్
    సి) లాటిన్ డి) ఇటాలియన్
12. భూకంపం సంభవించే ప్రాంతాన్ని ఏమని పిలుస్తారు?
    ఎ) భూకంప నాభి
    బి) భూకంప అధికేంద్రం
    సి) భూకంప ద్రోణి
    డి) భూకంప పరివాహం
13. భూకంపాలను నమోదు చేసే కేంద్రాలకు మొదటగా చేరే తరంగాలు ఏవి?
    ఎ) P తరంగాలు బి) S తరంగాలు
    సి) M తరంగాలు డి) L తరంగాలు
14. కింది వాటిలో 'ర్యాలీ తరంగాలు' ఏవి?
    ఎ) P తరంగాలు బి) S తరంగాలు
    సి) T తరంగాలు డి) L తరంగాలు
15. భూ ఉపరితలంపై నష్టానికి కారణమవుతున్న భూకంప తరంగాలు ఏవి?
    ఎ) ప్రాథమిక తరంగాలు
    బి) గౌణ తరంగాలు సి) దీర్ఘ తరంగాలు
    డి) చర్యశీలా తరంగాలు
16. లోతునాభి (**Deep Focus**) భూకంపాలు అంటే?
    ఎ) భూకంప నాభి లోతు 300కి.మీ. కంటే అధికంగా ఉండి ఏర్పడే భూకంపాలు
    బి) భూకంప నాభి లోతు 500కి.మీ. కంటే అధికంగా ఉండి ఏర్పడే భూకంపాలు
    సి) భూకంప నాభి లోతు 300కి.మీ.- 500కి.మీ. మధ్య ఉండి ఏర్పడే భూకంపాలు
    డి) భూకంప అభికేంద్రానికి అతి లోతుగా ఏర్పడే భూకంపాలు
17. కింది వాటిలో భూకంపాలు సంభవించడానికి కారణం కానిది ఏది?
    ఎ) హిమ సంపాతాలు
    బి) భూపాతాలు
    సి) అత్యధిక స్థాయిలో అంతర్భూజల నిక్షేపాలను వినియోగించడం
    డి) పైవేవీ కావు
18. అత్యధికంగా భూకంపాలు సంభవించే ప్రాంతాల్లో కింది వాటిలో లేనిది ఏది?
    ఎ) అలూషియన్ ద్వీపాలు
    బి) కాకసమ్ పర్వతాలు
    సి) కురైల్ ద్వీపాలు డి) అకైషీ పర్వతాలు
19. కింది వాటిలో అత్యంత తీవ్ర భూకంపం ఏది?
    ఎ) కోయనా భూకంపం (మహారాష్ట్ర- 1967)
    బి) ఉత్తర కాశీ భూకంపం (ఉత్తరప్రదేశ్- 1991)
    సి) లాతూరు భూకంపం (మహారాష్ట్ర- 1993)
    డి) భుజ్ భూకంపం(గుజరాత్- 2001)
20. 'ఫూజిటా స్కేలు' ఏ ప్రకృతి విధ్వంసాన్ని వర్గీకరిస్తుంది?
    ఎ) భూకంపాలు బి) టొర్నెడొలు
    సి) సునామీలు డి) భూపాతాలు
21. జాతీయ విపత్తుల నిర్వహణ దినోత్సవాన్ని ఎప్పుడు నిర్వహిస్తారు?
    ఎ) డిసెంబర్ 28 బి) అక్టోబర్ 29
    సి) మే 10 డి) జూన్ 27
22. సాధారణంగా సునామీ సగటు వేగం ఎంత ఉంటుంది?
    ఎ) 800 కి.మీ./గం.
    బి) 500 కి.మీ./గం.
    సి) 1000 కి.మీ./గం.
    డి) 200 కి.మీ./గం.
23. ఇంటర్నేషనల్ సునామీ ఇన్ఫర్మేషన్ సెంటర్ ఎక్కడ ఉంది?
    ఎ) ఇవా (హవాయి)
    బి) హోనోలులు (హవాయి)
    సి) పాల్మర్ (అలస్కా) డి) గోవా
24. జాతీయ విపత్తు నిర్వహణ ప్రాధికారిక సంస్థను ఏ సంవత్సరంలో నెలకొల్పారు?
    ఎ) 2005 బి) 2006
    సి) 2008 డి) 2009
25. జాతీయ విపత్తు స్పందన దళం (**National Disaster Response Force**) ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉంది?
    ఎ) హైదరాబాద్ బి) చెన్నై
    సి) న్యూఢిల్లీ డి) ముంబై
26. కింది వాటిలో విపత్తు నిర్వహణ చర్యల్లో భాగం కాని కార్యక్రమం ఏది?
    ఎ) సహాయక చర్యలు చేపట్టడం
    బి) నియంత్రణ
    సి) పునరావాసం కల్పించడం
    డి) ఉపశమన చర్యలు
27. నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ చైర్మన్‌గా ఎవరు వ్యవహరిస్తారు?
    ఎ) కేంద్ర హోం మంత్రి
    బి) కేంద్ర రక్షణ మంత్రి
    సి) కేంద్ర పర్యావరణ విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి
    డి) ప్రధానమంత్రి
28. 'డిజాస్టర్' (విపత్తు) అనే ఆంగ్ల పదం **'Dusaster'** అనే గ్రీకు పదం నుంచి వచ్చింది. దాని అర్థం ఏమిటి?
    ఎ) ప్రమాదకరమైన పక్షి
    బి) దుష్ట రాక్షసి సి) చెడు నక్షత్రం
    డి) శాంతి దేవత
29. రిక్టర్ స్కేల్‌పై భూకంప తీవ్రత 7.0గా నమోదైతే, అది ఎన్ని అణుబాంబుల శక్తితో సమానంగా అంచనా వేస్తారు?
    ఎ) 100 బి) 1000
    సి) 10 డి) 10,000
30. ఇప్పటివరకు అత్యధిక ప్రాణ నష్టం కలిగించిన తుఫాన్ ఏది?
    ఎ) కత్రినా బి) టిప్
    సి) భోలా డి) ఐలా
31. భూకంప సముద్ర తరంగం అంటే?
    ఎ) భూకంపం బి) సునామీ
    సి) టొర్నెడొ డి) భూపాతం
32. 'టొర్నెడొ' అనే ఆంగ్ల పదం **'Tronada'** అనే స్పానిష్ భాషాపదం నుంచి వచ్చింది. దాని అర్థం ఏమిటి?
    ఎ) గాలి తుఫాను బి) మెరుపుల వర్షం
    సి) భయంకరమైన ఉరుము
    డి) ఉరుముల తుఫాను
33. అతి తీవ్రమైన టొర్నెడొల వాయువేగం గంటకు ఎన్ని కిలోమీటర్లు?
    ఎ) 100 పైన బి) 200 పైన
    సి) 300 పైన డి) 500 పైన
34. కాన్సాస్ (USA) నగరంలోని ఒక పిండి బస్తా ఏ ప్రకృతి విపత్తు వల్ల 177 కి.మీ. దూరంలోని ప్రదేశంలో లభించింది?
    ఎ) సునామీ బి) భూపాతం
    సి) వరదలు డి) టొర్నెడొ
35. ప్రపంచంలోనే అత్యంత తీవ్రమైన టొర్నెడొలు ఏ దేశంలో సంభవిస్తున్నాయి?
    ఎ) యు.ఎస్.ఎ. బి) కెనడా
    సి) బంగ్లాదేశ్ డి) న్యూజిలాండ్
36. భూపాతాలకు దారితీసే ప్రధాన కారణాల్లో కింది వాటిలో లేనిది ఏది?
    ఎ) భూసహజ ప్రకంపనలు
    బి) అటవీ నిర్మూలన
    సి) శిలా శైథిల్యం డి) గనుల తవ్వకం
37. 'అంతర్జాతీయ ప్రకృతి వైపరీత్యాల తగ్గింపు దశాబ్దం'గా యూఎన్‌వో ఏ కాలాన్ని ప్రకటించింది?
    ఎ) 2000-2010 బి) 1990-2000
    సి) 2005-2015 డి) 2010-2020
38. కింది వాటిలో 'కేంద్రీయ ఉద్భేదనం' ద్వారా ఏర్పడిన అగ్నిపర్వతం ఏది?
    ఎ) ఎట్నా బి) క్రాకటోవా
    సి) కిలిమంజారో డి) హేల్యాకోలా
39. కింది వాటిలో ప్రపంచ మధ్య పర్వత మేఖలలో ఉన్న అగ్నిపర్వతం ఏది?
    ఎ) వెసూవియస్ బి) ఫ్యూజియామా
    సి) బారెన్ డి) మానాలోవా
40. 'మధ్యధరా సముద్రపు ద్వీపస్తంభం' అని ఏ అగ్నిపర్వతాన్ని పిలుస్తారు?
    ఎ) కిలిమంజారో బి) స్ట్రాంబోలి
    సి) నార్కొండం డి) ఫ్యూజియామా
41. సార్క్ దేశాల విపత్తు నిర్వహణ కేంద్రం ఎక్కడ ఉంది?
    ఎ) ఢాకా బి) కొలంబో
    సి) ఖాట్మండ్ డి) న్యూఢిల్లీ
42. ప్రపంచ విపత్తు నివేదికను ఎవరు తయారు చేస్తారు?
    ఎ) యూఎన్‌వో
    బి) ఇంటిగ్రేటెడ్ ప్యానెల్ ఆన్ క్లైమేట్ చేంజ్
    సి) ఇంటర్నేషనల్ రెడ్‌క్రాస్ సొసైటీ
    డి) ఇంటర్నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ ఆర్గనైజేషన్
43. విపత్తు నిర్వహణలో అత్యంత ముఖ్యమైన అంశం ఏది?
    ఎ) ఉపశమన చర్యలు
    బి) విపత్తు హెచ్చరిక సి) పునరావాసం
    డి) నష్ట నివారణ చర్యలు

సమాధానాలు

1) బి	2) డి	3) ఎ	4) డి	5) ఎ
6) డి	7) డి	8) బి	9) డి	10) ఎ
11) బి	12) ఎ	13) ఎ	14) డి	15) సి
16) ఎ	17) డి	18) బి	19) డి	20) బి
21) బి	22) ఎ	23) బి	24) ఎ	25) సి
26) బి	27) డి	28) సి	29) ఎ	30) సి
31) బి	32) డి	33) డి	34) డి	35) సి
36) ఎ	37) బి	38) ఎ	39) ఎ	40) బి
41) డి	42) సి	43) బి		

గతంలో వచ్చిన ప్రశ్నలు

1. ఆఫ్రికాలోని 'గుడ్‌హోప్ అగ్రం' వద్ద భూకంపం సంభవించింది. దాని 'S' తరంగాలు కింది వాటిలో ఏ ప్రాంతానికి ముందుగా చేరుతాయి? *(డీఎస్సీ-2012)*
   ఎ) బ్రెజిల్ బి) ఈజిప్ట్
   సి) ఆస్ట్రేలియా డి) అంటార్కిటికా
2. 2004లో హిందూ మహాసముద్రంలో వచ్చిన చారిత్రాత్మక సునామీ మాగ్నిట్యూడ్ ఎంత? *(డీఎస్సీ-2012)*
   ఎ) 6.0 బి) 7.0
   సి) 8.0 డి) 9.0
3. ప్రపంచంలో అత్యంత చురుకుగా ఉన్న అగ్నిపర్వతం ఏది? *(టెట్-2017)*
   ఎ) మౌంట్ వెసూవియస్
   బి) స్ట్రాంబోలి
   సి) మౌంట్ కిలిమంజారో
   డి) ఫ్యూజియామా
4. మెక్సికో సింధుశాఖలో ఏర్పడే చక్రవాతాలను ఏమంటారు? *(టెట్ - 2014)*
   ఎ) టైఫూన్లు బి) హరికేన్లు
   సి) సైక్లోన్లు డి) విల్లీ-విల్లీ
5. ద్రవ పదార్థాల ద్వారా ప్రసరించలేని భూకంప తరంగాలు ఏవి? *(డీఎస్సీ-2006)*
   ఎ) S తరంగాలు బి) M తరంగాలు
   సి) L తరంగాలు డి) P తరంగాలు

సమాధానాలు


1) బి 2) డి 3) బి 4) బి 5) ఎ

Current Affairs Mobile App
Updated Version
Daily, Weekly, Monthly Updates and Bit banks
Also Find General Essays, General Knowledge and Jobs
సాక్షి SAKSHI EDUCATION
Get it on GOOGLE PLAY
www.sakshieducation.com




(Dwaraka) https://t.me/telugudailynews

అంకెలు కలపండి రంగులు వేయండి



పక్కన రెండు బొమ్మల మధ్య 10 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.



నాన్నా చెప్పవా

గాల్లోంచి నీటిని వేరు చేయవచ్చా?


గాల్లో అనేక వాయువులతో పాటు నీటి ఆవిరి కూడా ఉంటుందన్న సంగతి మీకు తెలుసు కదా. గాలి లోని ఈ నీటి ఆవిరిని చల్లార్చి, వేరు చేయడం ద్వారా మనం మంచి తాగునీటిని పొందవచ్చు. ఈ సూత్రాన్ని ఆధారంగా చేసుకుని ‘‘వాటర్ మిల్’’ (జలయంత్రం) పేరుతో శాస్త్రజ్ఞులు ఈ మధ్యనే ఒక ప్రత్యేక పరికరాన్ని రూపొందించారు. వాటర్ ఫిల్టర్ లాగా చాలా సులభంగా వాడుకొనేందుకు వీలయ్యే ఈ సాధనం త్వరలోనే ప్రపంచమంతటా అందుబాటు లోకి వస్తుందని అంటున్నారు. ఏ ప్రదేశంలో ఉంచినప్పటికీ అక్కడి గాలిని స్వీకరించి, అందులోని నీటి ఆవిరిని వేరుచేసి, దానిని చల్లార్చి నీరుగా మార్చి ఈ పరికరం మనకు అందిస్తుంది. ఎడారి ప్రాంతాలు, నీటికి కటకటగా వుండే ప్రాంతాల వారికి ‘వాటర్‌మిల్’ ఒక వరం లాంటిదే అనడంలో ఎలాంటి సందేహం లేదు. అయితే ఇప్పటికి కొన్ని వేల సంవత్సరాల కిందట మన భూగోళం మీద కొన్ని ప్రాంతాలకు చెందిన ప్రజలు ఇలాంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తూ తమ నీటి అవసరాలను తీర్చుకోవడం అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తోంది. క్రిమియా అనే ఎడారి ప్రాంతంలో నివసించే ప్రజలు దాదాపుగా ఒక పిరమిడ్ ఆకారంలో వుండే కట్టడాలను నిర్మించి వాటి సాయంతో మంచినీటిని ఉత్పత్తి చేసుకునే వారు.




సముద్రం నుంచి బయలుదేరి ఎడారి మీదుగా ప్రయాణించే గాలి కొన్ని ప్రత్యేకమైన ఏర్పాట్ల ద్వారా పిరమిడ్ (లాంటి కట్టడం) లోకి వెళ్లేది. ఆ వేడిగాలి పిరమిడ్‌లోకి వెళ్లగానే దాని లోపలి గోడలకు తగిలి చల్లబడేది. ఇందుకు అనువుగా ఆ కట్టడం లోపలి గోడల్లో లెక్కలేనన్ని రంధ్రాలు, చిన్న చిన్న సొరంగ మార్గాలు వుండేవి. ఇలా సముద్రపు గాలి చల్లబడగానే అందులోని నీటి ఆవిరి చిన్న చిన్న తుంపరల్లాగా పిరమిడ్ గోడలకు అంటుకొనేది. ఈ ప్రక్రియ మళ్లీ మళ్లీ జరుగుతూ వుండడంతో చిన్న చిన్న నీటి తుంపరలు క్రమేణా పెద్ద చుక్కలుగా మారి, రాతి కట్టడం గోడల వెంబడి జారి కిందికి చేరుకునేవి. ఆ విధంగా కట్టడం కింది భాగంలో పెద్ద మొత్తంలోనే నీరు సేకరించబడేది. పురాతత్వ శాస్త్రజ్ఞులు జరిపిన తవ్వకాలలో ఇలాంటి కట్టడాలు బయట పడినప్పుడు వారి తెలివితేటలకు నిజంగానే అందరూ ముక్కుమీద వేలేసుకున్నారు.

లెక్కించండి

కింది బొమ్మలో ఎన్ని త్రికోణాలు ఉన్నాయో లెక్కించండి



కింద ఇచ్చిన ఆవు బొమ్మను పక్కన ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి.



పక్కన ఉన్న ఆరు నీడలలో కింద రంగులలో ఉన్న బొమ్మ అసలైన నీడ ఏదో గుర్తించండి



త్రికోణాలు: 28

(Dwaraka) https://t.me/telugudailynews

(Dwaraka) https://t.me/telugudailynews

అండర్-13 విజేత అనంత

అనంతపురం సప్తగిరి సర్కిల్:

ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ ఇన్విటేషన్ క్రికెట్ టోర్నీలో అండర్-13 విజేతగా అనంతపురం స్పోర్ట్స్ అకాడమీ జట్టు నిలిచింది. అండర్-15 విభాగంలో ట్రోఫీని శ్రీలంక జట్టు కైవసం చేసుకుంది. గతనెల 28 నుంచి 31 వరకు అనంత క్రీడా మైదానంలో అనంతపురం స్పోర్ట్స్ అకాడమీ, ఏషియన్ క్రికెట్ అకాడమీ శ్రీలంక జట్ల మధ్య టోర్నీని నిర్వహించారు. చివరి మ్యాచ్‌ను ఆదివారం స్థానిక అనంత క్రీడా మైదానంలో నిర్వహించారు.



ట్రోఫీలతో అనంత క్రీడాకారులు

మ్యాచ్ వివరాలు..

అండర్-15 విభాగంలో అనంత స్పోర్ట్స్ అకాడమీ, ఏషియన్ క్రికెట్ అకాడమీ శ్రీలంక జట్లు తలపడ్డాయి. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన అనంత జట్టు నిర్ణీత 35 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 159 పరుగులు చేసింది. జట్టులో మణిదీప్ 41 పరుగులతో అజేయంగా నిలిచాడు. వీరారెడ్డి 37 పరుగులు సాధించాడు. శ్రీలంక జట్టు బౌలర్లలో దిమాంతు 2, హిరాణ జై సుందర 2 వికెట్లు సాధించాడు. అనంతరం స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన శ్రీలంక 29 ఓవర్లలో కేవలం 4 వికెట్లు కోల్పోయి 161 పరుగులు సాధించింది. జట్టులో హిరాణ 69 పరుగులతో రాణించాడు. అనంత జట్టు బౌలర్లలో సాదిక్, ఆదిత్య, లోహిత్, నిక్షిప్తలు చెరో వికెట్‌ను సాధించారు. దీంతో శ్రీలంక జట్టు 6 వికెట్లతో విజయం సాధించింది.

క్రీడల ద్వారా ఆరోగ్యం

క్రీడల ద్వారానే ఆరోగ్యం లభిస్తుందని అనంతపురం ఆర్డీఓ మలోల తెలిపారు. ఆదివారం స్థానిక అనంత క్రీడా మైదానంలో ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ ఇన్విటేషన్ క్రికెట్ టోర్నీ బహుమతుల ప్రదానోత్సవానికి ఆయనతో పాటు ఆర్డీటీ హాస్పిటాలిటీ డైరెక్టర్ విశాల ఫెర్రర్, ఆర్డీటీ స్పోర్ట్స్ డైరెక్టర్ నిర్మల్‌కుమార్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడల్లో విజయం, ఓటములను సమానంగా ఆస్వాదించినప్పుడే ఉన్నత శిఖరాలను చేరుకోగలుగుతారన్నారు. ఈ సందర్భంగా టోర్నీలో అత్యుత్తమ ప్రతిభ కనబరచిన క్రీడాకారులకు ట్రోఫీలను ప్రదానం చేశారు.

ప్రతిభ చూపింది వీళ్లే..

శ్రీలంక జట్టు సభ్యులు: హిరాణ జై సుందర, కనిష్క దిస నాయకే, దిమాంతు, అమాంత, కెవిన్ పెరెరా, నాదన్ ప్రమోద్.

అనంత జట్టు సభ్యులు: లోహిత్ సాయి, వీరారెడ్డి, మణికంత, మణిదీప్, భార్గవ్‌రాజు, భానుప్రసాద్.

అలరించిన హాస్యవల్లరి

అనంతపురం కల్చరల్: నూతన సంవత్సరాన్ని ఆహ్వానిస్తూ నగర శివారులోని ఆర్డీటీ ఎకాలజీ సెంటర్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన హాస్యవల్లరి ఆహుతులందరినీ కడుపుబ్బా నవ్వించింది. కదలిక ఇమామ్, తరిమెల అమరనాథరెడ్డి, సలీం మాలిక్, ఈశ్వరరెడ్డి నేతృత్వంలో సాగిన హాస్యవల్లరిలో సుధాకరమూర్తి, శ్రీధర్ తదితరులు చెప్పిన జోకులు హాస్యాన్ని పండించాయి.















విజయమే లక్ష్యంగా శ్రమించాలి

* ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి



అనంతపురం: మడకశిర నియోజకవర్గంలో వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీకి విజయావకశాలు మెండుగా ఉన్నాయని, పార్టీ విజయం కోసం నియోజకవర్గ నేతలు, కార్యకర్తలు సమిష్టిగా శ్రమించాలని ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగుదేశం పార్టీ అబద్ధపు హామీలతో ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. కర్నాటక సరిహద్దులోని మడకశిర నియోజకవర్గాన్ని పూర్తిగా విస్మరించిందన్నారు. ఎన్నికలకు మరో ఏడాది మాత్రమే గడువుందని, వైఎస్సార్‌సీపీ శ్రేణులంతా ఏకమై ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ జెండా రెపరెపలాడేలా పార్టీని మరింత బలోపేతం చేయాలన్నారు. పార్టీ సమన్వయకర్త తిప్పేస్వామి నాయకత్వంలో అందరూ పనిచేసి, ఆయన విజయానికి దోహదపడాలని మిథున్‌రెడ్డి పిలుపునిచ్చారు.

2 నుంచి షటిల్ కోచింగ్ క్యాంప్

అనంతపురం సప్తగిరి సర్కిల్: అండర్-19 రాష్ట్ర షటిల్ జట్టుకు జనవరి 2 నుంచి 7 వరకు జిల్లాలోని గుంతకల్లు స్మాష్ షటిల్ బ్యాడ్మింటన్ అకాడమీలో శిక్షణ అందిచనున్నట్లు జిల్లా అండర్-19 కార్యదర్శి లక్ష్మీనారాయణ తెలిపారు. ఈ శిక్షణలో రాష్ట్రస్థాయి నుంచి జాతీయస్థాయిలో పాల్గొనే క్రీడాకారులకు శిక్షణను జిల్లా డీఎస్ఏలో శిక్షకుడుగా వ్యవహరిస్తున్న జీవన్‌కుమార్ వ్యవహరించనున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర జట్టులో జిల్లా నుంచి బాలుర విభాగంలో సాయి హేమంత్, బాలికల విభాగంలో శ్వేతలు హాజరవుతున్నారన్నారు. శిక్షణ అనంతరం జనవరి 10 నుంచి 13 వరకు పశ్చిమగోదావరి జిల్లా ఏలూరులో జరిగే అండర్-19 జాతీయస్థాయి షటిల్ టోర్నీలో రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహిస్తారని చెప్పారు



కోచ్ జీవన్‌కుమార్





చిత్ర ప్రదర్శనను ప్రారంభిస్తున్న నారాయణస్వామి తదితరులు

చిరస్మరణీయుడు బళ్లారి రాఘవ

అనంతపురం కల్చరల్: రంగస్థల నటుడిగా జిల్లాకు ఎనలేని ఖ్యాతి తెచ్చిన బళ్లారి రాఘవ చిరస్మరణీయుడని లలిత కళాపరిషత్ కార్యదర్శి నారాయణస్వామి అన్నారు. ఆదివారం స్థానిక లలితకళా పరిషత్‌లో బళ్లారి రాఘవ స్మారక ఉత్సవాల సందర్భంగా చిత్రప్రదర్శన జరిగింది. నారాయణస్వామితోపాటు ప్రజా నాట్యమండలి రాష్ట్ర నాయకులు బాషా, యాదగిరి తదితరులు మాట్లాడుతూ రాఘవ అనంతపురంలో జన్మించడం మన అదృష్టమన్నారు. అంతకు ముందు ఏర్పాటు చేసిన బళ్లారి రాఘవ జీవిత విశేషాలను తెలిపే చిత్రాలు అందరిలో ఆసక్తిని కల్గించాయి. బళ్లారి రాఘవ స్మారక ఉత్సవాల ఆహ్వాన కమిటీ నిర్వాహకులు, జిల్లా రచయితల సంఘం సభ్యులు, కళాకారులు పాల్గొన్నారు.





(Dwaraka) https://t.me/telugudailynews



ప్రజా సంకల్ప యాత్ర

కొండంత ఓదార్పు



పెద్దమ్మకు ధైర్యం చెబుతున్న జగన్

పెద్ద దిక్కు నువ్వే



అవ్వ సమస్యను ఆలకిస్తూ..

సంతోషాల సెల్ఫీ



జగనన్నతో సెల్ఫీ

అన్న దీవెన



చిన్నారికి నామకరణం చేసి..
చెల్లెమ్మను ఆశీర్వదిస్తూ..

Praja Sankalpa Yaatra



నవ సంకల్పం



నోటమాటరాని రైతులు
'పట్టు' తప్పుతున్న అన్నదాతలు
అప్పుల కుంపటిలో అక్కాచెల్లెమ్మలు
వైద్యానికి దూరమవుతున్న బడుగు జీవులు
పింఛన్ కోసం ఎదురు చూస్తున్న అవ్వాతాతలు..
కరువు నేలపై కంటికి కన్పించే దృశ్యాలు.

కొత్త ఏడాది సరికొత్తగా ఉండాలని..
సమస్యలన్నీ సమసిపోవాలని..
కర్షకుల కష్టాలు తొలగిపోవాలని..
రాజన్న కలలు నెరవేరాలని..
నవ సంకల్పంతో అడుగులేస్తున్న జగనన్నకు జనం బ్రహ్మరథం పట్టారు. ప్రజా సంకల్పయాత్రలో భాగంగా మూడో రోజు ఆదివారం జననేతకు తంబళ్లపల్లె నీరాజనం పలికింది.




సంఘ మిత్రల సమస్యలు వింటూ..



అన్నయ్య దీవెన : చెల్లెమ్మలను ఆప్యాయంగా పలకరిస్తున్న జగనన్న

కొండంత ఆసరా..



అవ్వా.. మీ వెంటే ఉంటా..

జ'గ'నానందం



జగన్‌ను చూసేందుకు మేడలెక్కిన అభిమానులు

చిట్టి తల్లికి నామకరణం



చిన్నారికి విజయమ్మ అని నామకరణం చేస్తున్న వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి

ఆరోగ్యంపై ఆరా



కన్నీళ్లు తుడుస్తూ..

భవిష్యత్‌కు భరోసా



రాజన్న బిడ్డను చూసి ఆనందం

ఆప్యాయతకు అండ



కష్టాలు వింటూ ..

విరిసి..మురిసి

పూల బాటలో పాదయాత్ర





అన్నయ్యతో చెల్లెమ్మలు



నిఘా నీడ : డ్రోన్ కెమెరాలతో పరిశీలన



మహా నివాళి: వైఎస్ రాజశేఖర రెడ్డి విగ్రహానికి నివాళులు అర్పించేందుకు వెళుతున్న జగన్‌మోహన్ రెడ్డి

ఓటేయలేదని..



'అయ్యా.. రెండేళ్ల క్రితం నాకు యాక్సిడెంట్ అయ్యి కాలు విరిగింది. ఆస్పత్రికి వెళితే కాలు తీసేసినారు. తిండి కూడా లేకుండా అల్లాడతా ఉండా. పింఛన్ కోసం రెండుసార్లు జన్మభూమిలో కాగితాలిచ్చినా. ఓసారి పేరు కూడా వచ్చింది. కానీ నేను టీడీపీ వాడిని కాదని పింఛన్ ఆపేసినారు' అంటూ తంబళ్లపల్లెలోని రేణిమాకులపల్లెకు చెందిన జబ్బార్ వాపోయాడు. మీరే న్యాయం చేయాలంటూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని అభ్యర్థించాడు. రేణిమాకులపల్లెకు చెందిన 48 ఏళ్ల మహబూబ్‌బాషా మాట్లాడుతూ తనకు పుట్టిన కొన్నాళ్లకే రెండు కాళ్లూ పనిచేయడం మానేశాయని, పింఛన్ ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నట్లు వాపోయాడు. – చిత్తూరు అర్బన్

'పట్టు'తప్పతున్నాం!



'పక్కనున్న కర్ణాటక రాష్ట్రంలో పట్టు రైతులకు గవర్నమెంటు మంచి ఇన్‌సెంటివ్ ఇస్తా ఉండాది. మన ప్రభుత్వం ఏమీ పట్టించుకోవడం లేదు. రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. ఏటా ఆరు పంటలు వేస్తా ఉండాం. ఎప్పుడూ రైతు అడిగిన ధర ఇవ్వలేదు. పట్టు గూళ్లు అమ్మితే.. కష్టం కూడా దక్కేదిలేదు. మీరు పెద్ద మనసు చేసుకుని పట్టుగూళ్లకు రూ.వంద ఇన్‌సెంటివ్ ఇస్తే మాబోటి రైతులకు ఎంతో మేలు జరుగుతుంది..' అంటూ ప్రతిపక్ష నేత జగన్‌మోహన్‌రెడ్డిని మదనపల్లె కోళ్ల బైలుకు చెందిన అక్కుల్‌రెడ్డి కోరారు. – చిత్తూరు అర్బన్

ప్రశ్నిస్తే అరెస్టులు



'అన్నా.. 18 ఏళ్లుగా వెలుగు పథకంలో పనిచేస్తున్నాం. ఇప్పుడు సంఘమిత్రలుగా ఉన్నాం. ప్రభుత్వం చేపట్టే ప్రతి ఒక్క పనినీ ప్రజల్లోకి తీసుకెళ్తున్నాం. ప్రతి పల్లెకూ తిరుగుతున్నాం. కానీ మాకిచ్చేది నెలకు రూ.1,250లే. అది కూడా గ్రామ సంఘం నుంచి తీసుకోమంటా ఉండారు. కనీసం ఉద్యోగ భద్రత లేదు. దానిక్కూడా బాధ లేదు. మమ్మల్ని మనుషులుగా గుర్తిస్తేచాలు. మా డిమాండ్లపై ప్రభుత్వాన్ని నిలదీద్దీమన్నా.. ధర్నా చేద్దామనుకున్నా వెంటనే అరెస్టు చేసేస్తా ఉండారు. ఇదేం పద్ధతన్నా' అంటూ తంబళ్లపల్లె మండలం ఎర్రసానిపల్లెకు చెందిన మహిళలు ప్రతిపక్ష నేత జగన్‌మోహన్‌రెడ్డికి విన్నవించారు. సంఘమిత్ర వ్యవస్థను పటిష్టం చేయాలని, నెలకు రూ.15 వేల వేతనం ఇవ్వాలని కోరారు. – చిత్తూరు అర్బన్

బాబు మోసం



'డ్వాక్రా రుణాల మాఫీ పేరిట సీఎం చంద్రబాబు మహిళా లోకాన్ని మోసం చేశారు. ఇప్పుడు పసుపు కుంకుమ పేరుతో మూడు వేల రూపాయలిచ్చి, అదికూడా అకౌంట్లో నుంచి డ్రా చేసుకోకూడదని ఆంక్షలు పెట్టారు. పావలా వడ్డీ కూడా రద్దు చేయలేదు. వాటిపై రూ.1.5 పైసలు వడ్డీ కడుతున్నాం' అంటూ జల్లావారిపల్లెకు చెందిన గణేష్ మహిళా సంఘ సభ్యురాలు సరస్వతమ్మ ఆగ్రహం వ్యక్తం చేశారు. పాదయాత్రలో పాల్గొన్న మహిళలు జగన్‌మోహన్ రెడ్డికి కష్టాలు తెలియజేశారు. – తంబళ్లపల్లె